


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 7, నవంబర్ 2024 16 పేజీలు


**ఇష్టంతో చేసినప్పుడే ఎంత కష్టమైనా పని కూడా సులువు...**



16లో.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

దిరిసెన చెట్టుతో అనేక ఉపయోగాలు

బుక్కెడు ముద్ద కోసం రాష్ట్రాలో దాటొచ్చిన కూలీలు

దిరిసెన చెట్టుపై ఆధారపడ్డ కూలీలు

# పిచ్చిచెట్టే అనుకుంటే పొరపాటే ఔషధ గుణాలెన్నో



2లో..

**మహబూబాబాద్,ప్రభాతవార్త:** దిరిసెన చెట్టు అంటే అందరికి తెలిసిందే కాని ఆ చెట్టు యొక్క ఔషధగుణాలు మాత్రం ఎవరికి తెలియని రహస్యం. రాష్ట్రాలు దాటొచ్చిన కూలీలు మాత్రం ఆ చెట్టు కొమ్మలను విక్రయిస్తూ తమ జీవనం సాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లాకేంద్రం శివారు రోడ్డుకు ఇరువైపుల ఈ దిరిసెన చెట్లు అనేకం ఉన్నాయి. పశ్చిమబెంగాల్, నాగపూర్ తదితర రాష్ట్రాల నుండే గాక తెలంగాణలోని కామారెడ్డి తదిరత జిల్లాలకు చెందిన కూలీలు వచ్చి ఈ చెట్టు కొమ్మలకు ఉన్న తెల్లని బూజు రావబడంతో అట్టి కొమ్మలను విరుచుకొని వాటిని విక్రయిస్తుంటారు.



# ప్రతి ఇంటికి సమగ్ర సర్వే

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ,ప్రభాతవార్త : ఎన్యుమరేషన్ బ్లాకుల ప్రకారం జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్‌ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



2లో..

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో కోరారు.సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదట దశ ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశ సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు.జిల్లాలో 9 మండలాల్లో 88,071ఇండ్లు సర్వే నిర్వహణకు 902 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు, సర్వే నిర్వహణకు 721 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 103 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 71 మంది, రిజర్వడ్ లో 15 మందిని నియమించినట్లు తెలిపారు.

2లో..

# పిచ్చిచెట్టే అనుకుంటే పొరపాటే ఔషధ గుణాలెన్నో



మొదటిపేజీ తరువాయి

ఆయా కూలీలు జిల్లాకేంద్రానికి వచ్చి పదిరోజుల పాటు అక్కడే వసతి ఏర్పాటు చేసుకొని దిరిసెన చెట్ల కొమ్ములను ప్రాణాలకు తెగించి చెట్టుపైకి ఎక్కి విరుచుకొని భద్రపరుచుకొని లోడ్ అయిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించడం జరుగుతుందని సదరు కూలీలు చెబుతున్నారు. ఈ చెట్టు కొమ్ములు తెల్లని బూజు వచ్చిన సమయంలోనే ఉపయోగపడుతాయని వారు తెలిపారు. ఈ దిరిసెన కొమ్ములు క్వింటాకు సుమారు 8వేల వరకు ధర ఉంటుందని వారు అంటున్నారు. దీని ద్వారా తాము జీవనం సాగించడం జరుగుతుందని వారు తెలుపుతున్నారు. ఈ కొమ్ములను ఎండబెట్టిన తర్వాత సంబంధిత వ్యాపారులకు తరలించగా వారు ఫ్యాక్టరీలకు తరలించి ముడిసరుకులు తయారికి ఉపయోగిస్తారని తెలిపారు.

### మహిళల అలంకరణకు ఉపయోగాలు:

మహిళ అలంకరణకు ఈ చెట్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ చెట్టు ద్వారా కోన్, ఎయిర్ పాలిష్, లిప్‌టిక్ తదితర అనేక ఉపయోగాలు లభిస్తాయి. అంతేగాకుండా షూ పాలిష్, గమ్ము కూడా ముడి సరుకుగా వాడుతారని వారు తెలిపారు.

### దిరిసెన చెట్టు ఉపయోగాలు:

ఈ చెట్టు యొక్క పువ్వులు, ఆకులు, చెక్క మానవ శరీరంలోని అన్ని భాగాలను ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ చెట్టు పువ్వుల వాసన ద్వారా తలనొప్పి వెంటనే తగ్గిపోతుంది. ఈ చెట్టు యొక్క బెరడును ఎండబెట్టి పొడిగా చేసి సేవిస్తే పక్షవాతం లాంటి వ్యాదులు కూడా నయం అవుతాయి. చెట్టు యొక్క ఆకులను వంటలో కూరగా వండుకోవడం వలన కంటి సమస్యలు ఉంటే తగ్గుతాయని, రేచీకటి క్రమేపి తగ్గుతుందన్నారు. ఈ చెట్టు బెరడను నీటిలో నానబెట్టి తీసుకోవడం ద్వారా ముక్కు, చెవి, నోరు, దంతాలకు సంబందించిన సమస్యలు తగ్గిపోతాయి. చెట్టు గింజల ద్వారా రసం మింగడం వల్ల దగ్గు, ఉబ్బసం తగ్గిపోతాయి. ఊపిరితిత్తుల సమస్యలు కూడా నయం అవుతాయి. చెట్టు వేరును కషాయంగా ప్రతిరోజు తీసుకుంటే జీర్ణకోశ సమస్యలు తగ్గుతాయి. చెట్టు గింజల పొడిని ఉదయం సాయంత్రం రెండు సార్లు తీసుకోవడం ద్వారా రక్త సమస్యలు తగ్గుతాయి. ఈ చెట్టు ద్వారా దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను తొలగిపోతాయని శాస్త్రవేత్తలు సైతం చెబుతున్నారు.

# ప్రతి ఇంటికి సమగ్ర సర్వే

మొదటిపేజీ తరువాయి

సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు సమగ్ర వివరాలను ప్రజలు తెలియజేయాలని, ఆధార్ కార్డ్,పాస్ బుక్, రేషన్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వీటిని అందుబాటులో ఉంచినప్పుడు ఎన్యుమరేటర్లకు సర్వేలో వివరాలు తెలియజేయవచ్చన్నారు. జిల్లాలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేను చేపట్టేందుకు ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం సర్వే సాగుతుందన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ ను నియమించినట్లు చెప్పారు. 10 ఎన్యూమరేషన్ బ్లాక్ లకు ఒక సూపర్వైజర్ ను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో 1917 ఎన్నిమరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, సూపర్వైజర్లు 260మందిని నియమించినట్లు తెలిపారు. రిజర్వు సిబ్బందిని కూడా అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించినట్లు చెప్పారు. ఎన్యూమారేటర్లకు సర్వే కి సంబంధించిన మార్గదర్శకాలపై జిల్లా, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు . సర్వేను రెండు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా గుర్తించబడిన ఇళ్ల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్ ప్రకారం ప్రతి ఇంటికి సర్వే అనంతరం స్టిక్కర్ ను వేస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో ప్రతి ఇంటిని సర్వే చేస్తారని పేర్కొన్నారు. సర్వేకు ప్రతి కుటుంబం సహకరించాలని, సమగ్ర వివరాలను అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎక్కడైనా సర్వే మిస్ అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# వేతనాల కోసం పంచాయతీ సిబ్బంది నిరీక్షణ

## నాలుగు నెలలుగా ఇబ్బందులు

**కారేపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త :** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో తొలిమెట్టు అయిన గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేకపోతున్నాయి. రెక్కాడితే కాని డొక్కాడని జీవితాలు వారివి. పూట గడవడం కోసం ఎన్నో తంటాలు పడుతున్న దుర్భర జీవితం. అటువంటి పంచాయతీ సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాలందడం లేదు.చెక్కులు జనరేట్ చేసి ట్రెజరీలకు పంపితే క్లియర్ కావడం లేదని సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో




గ్రామాల్లో పారిశుధ్య కార్మికులుగా, వాటర్ మన్గా, స్ట్రీట్ లైట్ ఆపరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్లుగా పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ తమ కుటుంబాలను పోషించుకోవడానికి అవస్థలు పడుతున్నారు. తెలిసినవారి దగ్గర అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఒక్కో కార్మికుడికి కనీసం ఐదు నాలుగు నెలల జీతాలు పెండింగ్లో ఉండడం గమనార్హం. సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలను 136 మంది పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే అక్టోబర్ నెలలో పెండింగ్ లో ఉన్న రెండు నెలల పంచాయతీ సిబ్బంది కి చెక్కులు అందజేశారు దసరా దీపా.వళి పండుగలు వెళ్లిపోయిన వారి ఖాతాల్లో ఇంతవరకు జమ కాలేదు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు కనీసం చెక్కులు అందజేసిన రెండు నెలల వేతనాలు అయిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు

## సమగ్ర కుటుంబ సర్వే కు

# ప్రజలు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఎన్యూమరేటర్లు కు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఎన్యూమరేటర్లకు అవసరమైన స్టేషనరీతో కూడిన కిట్ అందచేసినట్లు తెలిపారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించుట జరుగుతుందని తెలిపారు. ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు,ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు కలక్టర్ తెలిపారు.

# శివుడెక్కడ

## ముంపు బాధితులను ముంచేస్తున్న

## కొత్త దేవుడు కమలాపురం కథలో మర్మం ఇదే

**(పినపాక నియోజకవర్గం ప్రభాతవార్త)** పదిమంది ప్రయోజనం కోసం ప్రభుత్వం చూపిన ఉదారత పై కన్నేసిన కొందరు మేధావులు సాక్షాత్తు దేవుడికే తమ పాపం లో వాటా కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామం లో గోదావరి ముంపు బాధితుల భూమి తమకే చెందాలని భావించిన కొందరు భూమి ఆక్రమణ లో దేవుడికి కూడా స్థానం కల్పించిన స్థానిక మేధావి వర్గం ఈ భూమిలో దేవుడు ఉన్నాడని విస్తృత ప్రచారం కల్పించి అక్కడి అమాయక ముంపు భాధితులను తమ వైపు తిప్పుకోవటం లో సఫలీకృతులయ్యారు.భూమి పేరు ఎత్తకుండా దేవుడి అన్వేషణ పేరుతో రోజు వారిగా జరువుతున్న తంతులో భాగస్వాములను చేసేసారు.. గడిచిన రెండు రోజులు గా రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో కొనసాగుతున్న దేవుడి అన్వేషణ లో దేవుడి జాడ దొరకలేదు కానీ ఆక్రమణ దారులు ఆడుతున్న నాటకం మాత్రం రోజు రోజుకు రక్తి కడుతోంది. గత ఏడాది గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలు ముంపు కు గురైన వారిని గుర్తించింది.బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ పునరావాసం ఏర్పాటు చేసేందుకు చూపిన ఉదారత పై కన్నేసిన కబ్జాదారులు వారికి కేటాయించిన భూమిని రియల్ ఎస్టేట్ మార్చేందుకు చేస్తున్న కుట్రలో ప్రస్తుతం దేవుడి కి కూడా వాటా ఇచ్చేసారు. గుర్తించబడిన 156 బాధిత కుటుంబాలకు కేటాయించిన 4 ఎకరాల భూమిలో కేవలం15 మంది చేరిపోవటం తో మిగిలిన బాధితులకు భూమి దొరకని పరిస్థితి ఏర్పడింది. విధిలేని పరిస్థితి లో బాధితులు కేటాయించబడ్డ భూమి హద్దులు దాటడం తో అటవీ శాఖ కి ముంపు భాధిలకు మధ్య వివాదం తలెత్తింది. ఎక్కడ ఈ వివాదంలో తమ ఆక్రమణ బయట పడుతుందో అని భావించిన ఆక్రమణ దారులు తమ అక్రమాలకు దేవుణ్ణి అడ్డు వేసేశారు. ఓ మైనర్ బాలుడికి దేవుడు అవహించాడు అనే డ్రామాతో ఆక్రమించిన భూముల్లో శివుడు,నంది ఉన్నాడని పుకార్లు రేపారు. స్థానికుల్లో గట్టి నమ్మకం కలిగించేందుకు రెండు రోజులు గా కమలాపురం గ్రామంలో భూ ఆక్రమణ దారులు నడుపుతున్న తంతు పై ముంపు బాధితులు మండి పడుతున్నారు. 156 మంది ప్రయోజనం కొద్దిమంది అనుభవిస్తూ తమకు అన్యాయం చేస్తుంటే అధికారులు నోరు మెదపకుండా చోద్యం చూడటం విడ్డురంగా ఉందని వాపోతున్నారు. వరదలు వచ్చిన ప్రతిసారి ముంపుకు గురౌతున్న తమకు ప్రభుత్వం చూపిన ప్రత్యామ్నాయం పై దేవుడే కన్నేయటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మూఢనమ్మకాల పై ప్రజలను చైతన్య పరచాల్సిన ప్రభుత్వ శాఖలు కనీసం కమలాపురం వైపు కన్నెత్తి చూడక పోవటం ఆశ్చర్యంగా ఉందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి ముంపు బాధితులను ముంచేస్తున్న కొత్త దేవుడి కథలో మర్మం తేట తెల్లం చేయాలని పలువురు కోరుతున్నారు.

# సమగ్ర సర్వేలో ఉద్యమకారులను గుర్తించండి

**-ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్**

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*

కమ్మపల్లి గ్రామంలో బుధవారం ఉద్యమకారుల ఐక్యవేదిక గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోమల మల్లారెడ్డిని ఉద్యమకారుల ఐక్యవేదిక తరపున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి సమావేశంలో ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధ్యకాల రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ 1969 తొలి దశ రెండు 2001 ఉద్యమంలో ఉద్యమము 10సంవత్సరాల ప్రజాపరిపాలనలో ప్రజా పరిపాలన ఏర్పడి పది సంవత్సరాలు ప్రజాపాల పరిపాలన జరిగింది అయితే ఎలాంటి గుర్తింపు లభించలేదన్నారు. ఉద్యమకారుల ఉద్యమ కాలంలో ఎన్నో వయ ప్రయాసలు కూర్చి ఆరోగ్య కుటుంబ రాజకీయంగా కూడా ఎలాంటి ఉద్యమకారులు ఉద్యమాన్ని నడిపించి ప్రభుత్వం ఏర్పడే వరకు ఉన్నారని ఏర్పడిన ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని తిరిగి కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ఉద్యమకారులకు 250గజాల స్థలము స్వతంత్ర సమయోగ ప్రకటిస్తామని పెంచిన విధానాన్ని అమలు చేస్తామని విద్యా వైద్య ఆరోగ్య మొదలైన సమస్యలను పరిష్కారిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో ఫెస్టివల్ పెట్టడం జరిగిందన్నారు. అయితే ఉద్యమకారులను గుర్తించే విధానము ఇప్పటివరకు కాంగ్రెసన గవర్నమెంట్ రాలేదని ఇప్పుడు నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వే ద్వారా గ్రామాల్లో పట్టణాల్లో తొలి దశ మదే మలిదశ ఉద్యమకారులను గుర్తించాలని ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం అవతరించే వరకు ఉద్యమకారులు విస్మించలేదని ఇట్టి ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సర్వే ద్వారా ఉద్యమకారుల అంశం తీర్చాలని ఉద్యమం కాలం 23 సంవత్సరాలు అయినా ఉద్యమాలు చేసినా ఉద్యమకారులు ఎన్నో కష్టనష్టాలు అనుభవిస్తున్నారని వారి శ్రమతో ఏర్పడ్డ అటువంటి తెలంగాణ రాష్ట్రములో ఎన్నో పథకాలు వచ్చాయని ఇట్టి పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి పథకాలు లేదని ఈ సర్వే ద్వారానైనా ఉద్యమకారులను గుర్తించి వారి యొక్క కుటుంబాలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల రవి, బంగారు తౌటు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్ర గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పరపల్లి వాసుల చేయూత

*చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి సేవాభావాన్ని చాటుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన సిరబోయిన అజేందర్ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. కడు పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అజేందర్ మృతిచెందడంతో ఆ కుటుంబం వీదిన పడ్డట్లు అయింది. కాగా విషయం తెలుసుకున్న గ్రామంలోని ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారులు, ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు బీమండి ఫ్రెండ్స్, భవన నిర్మాణ కార్మికులతో పాటు దాతలు ముందుకు వచ్చారు. వారంతా పోగు చేసిన రూపాయలు 1లక్ష ఆరువేలు మృతుడి కూతురు అంజలి పేరున డిపాజిట్ చేసి అట్టి పథకాన్ని బుదవారం వారి కుటుంబానికి అందించారు. తమ ఆర్థిక దుస్థితికి స్పందించి అండగా నిలిచిన దాతలకు వారి కుటుంబం, బందువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుడు, మేపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధూకర్, బీమండి ఫ్రెండ్స్ సభ్యుడు మేరుగు కుమార్, దండు చిరంజీవి, చిరుత వెంకటేశ్వర్లు, సాంబరెడ్డి, రాజు, పోగుల అశోక్, కాసాని, రవి, కుక్కల రవి, పులి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన కులగణన

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో బీసీ కుల గణన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని బీసీ, కుల గణన నిర్వహించి ఆయా కులాలకు సరిపడే విధంగా నిధులు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి బుధవారం నుండి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు నిజాయితీగా వారి వారి వివరాలను సర్వే కోసం వచ్చే అధికారులకు తెలియజేయాలని ఇందులో ఏ రాజకీయ జోక్యం లేదని ప్రజలు అధికారులకు సహకరించడం ద్వారా సర్వే సకాలంలో పూర్తి కావడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని పథకాల అమలుకు ప్రభుత్వానికి సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్యారాణి, సర్వే అధికారి ఆర్పి కక్కర్ల దేవమని, ఇంటి యజమాని వార్డ్ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, భారతి పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఓడీసీఎంఎస్ చైర్మన్

*ఖానాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు ధర్మరావుపేట, బుదరావుపేట, మంగళవారిపేట గ్రామాలలో బుదవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామస్వామినాయక్ మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని కొనుక్కోవాలని వ్యాపారులకు అమ్ముకొని మోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకొచ్చే ధాన్యాన్ని 17 శాతం తేమ మించకుండా ఉండాలన్నారు. రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు. నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ హరిబాబు, సొసైటి వైస్ చైర్మన్ వేణుకృష్ణ, సీఈవో అంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్‌లతో పాటు సొసైటి డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు రైతులు పాల్గొన్నారు.



## సినారే ఆళ్ల స్వర్ణఖంకన ప్రధానోత్సవ సభను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని కవి యోచన ఆధ్వర్యంలో ఈనెల 11వ తారీకు త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్‌లో వంశీ థియేటర్స్ ఇండియా అండ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆళ్ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజకి, సినారే ఆళ్ల స్వర్ణఖంకన ప్రధానోత్సవ సభను కవులు కళాకారులు గాయకులు అందరూ కూడా విజయవంతం చేయాలని బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యోచన మాట్లాడుతూ జాతీయ కవి ఆకుపచ్చ చందమామ నువ్వేలా నువ్వేలా అంటూ అనేక సామాజిక మరియు సినిమా రంగంలో అనేక పాటలు రాసి ఇనుములో హృదయాన్ని మొలిపించిన కవి సుద్దాల అశోక్ తేజ ఆయనకు సినారే అవార్డు ఇవ్వడం అనేది తెలంగాణ సమాజం యావత్ భారతదేశం హర్షించదగ్గ విషయమని అన్నారు. సాయుధ పోరాటంలో పల్లెటూరి పిల్లగాడ పసుల గాసే మోనగాడా అనే పాటతో పోరుకు తన పాటతో ప్రాణం పోసిన సుద్దాల హనుమంతు వారసుడిగా పాటే జీవితంగా సినీ రంగంలో ఎనలేని పాటలు రాసి సేవలందిస్తున్న సుద్దాల అశోక్ తేజకి సీనారే అవార్డు రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు తాళ్ల సునీల్, సింగరబోయిన లింగన్న, పడిదం రాజేందర్, బక్కి యాదగిరి, ఉప్పరపల్లి రాజు, గౌరారపు యుగేందర్, ఇజ్జగిరి గణేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త*



జాతీయ రహదారి పక్కనే ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం డీకొట్టి ఓ యువకుడు మృతిచెంది, మరో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బోల్లోనిపల్లి జాతీయ రహదారిపై బుదవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన హర్షం రాజేష్, శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన మంద సాయిరామ్ అలియాస్ సిద్దు అనే ఇద్దరు యువకులు తమ ద్విచక్ర వాహనంపై ములుగు జిల్లా అడవిమల్లంపల్లి నుండి నల్లబెల్లి మండలానికి వస్తున్న తరుణంలో జాతీయ రహదారిపై ఎంహెచ్20ఈజీ4750 అనే డీసీఎం వాహనాన్ని నడిరోడ్డు మీద నిర్లక్ష్యంగా ఉంచడం వల్ల చీకట్లో డీసీఎం వాహనాన్ని గమనించని యువకులు టీఎస్24టి8630 పల్సర్ వాహనంపై వెళ్లి డీకొట్టడంతో హర్షం రాజేష్ అక్కడికక్కడే మృతిచెందగా సాయిరాంకు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు హర్షం రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు.

## మూడనమ్మకాలు నిర్మూళించి సైన్స్‌పై దృష్టి సారించాలి

*నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త*



ప్రస్తుతం రాకేట్‌లో అంతరిక్షంలోకి వెళ్లి పరిశోధనలు చేస్తున్నప్పటికి ప్రజల్లో మూడనమ్మకాలు ఉండటం బాదాకరమని ఆ మూడనమ్మకాలను నిర్మూళించి ప్రతి వ్యక్తి విద్యార్థి సైన్స్‌పై అవగాహన కల్పించుకోవాలని చెకుముఖి సైన్స్ సంబరాల మండల కన్వీనర్ శ్రీరామ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 7నుంచి చెకుముఖి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీని కోసం చెకుముఖి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అధ్యక్షతన అవగాహన కార్యక్రమంతో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించి అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నవంబర్ 21న మండల స్థాయి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌బాబు, అన్నదేవి, బుచ్చన్న, శోభారాణి, కొమురయ్య, జ్యోతి, హైమ, వసీం సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోండి

**-ఆర్డీవో ఉమారాణి**

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*



18 సంవత్సరాలు నుండి ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటును నమోదు చేసుకోవాలని నూతన ఆర్డీవో ఉమారాణి అన్నారు. బుధవారం ఆమె ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రజలకు వివరణ కల్పించాలని, ప్రజా సంఘాలు, పార్టీలు, ఆయా ప్రాంతాల గ్రామాల ప్రజలు ఓటు హక్కుపై వారిని చైతన్య పరుస్తూ యువతి యువకుల ఓటు హక్కు నమోదపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అద్యక్షులు ఇంచార్జి తనుగుల రామచంద్రు, నర్సంపేట మండల అధ్యక్షులు బీఎస్పీ, బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి వైసీపీ, సీపీఎం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.




## అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలి

### అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్

*మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండలంలోని సింగారం పరిధిలోగల మద్దిమడుగు గుత్తికోయ గుంపు నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుత్తికోయల భాగోగులను అడిగి తెలుసుకుని వారి గుంపులో ఎవరు కూడా అపరిచిత వ్యక్తులు గాని సంఘవిద్రోహ శక్తులకు గాని ఆశ్రయం, సహాయం గాని కల్పించవద్దని సూచించారు. అలాంటి వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సురక్షితంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎస్ఐ వెంట స్థానిక పోలీస్ సిబ్బంది, గుత్తికోయ గుంపు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

*కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*




రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు తేది: 071124 న పర్యటన కార్యక్రమ వివరాలు ఉదయం 10 గంటలకు మలహార్ రావు మండలంలోని కొండంపేట పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కాటారం మండలంలో ఉదయం 11 గంటలకు కాటారంలో నూతనంగా నిర్మించిన మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ప్రారంభించనున్నారు. తదుపరి అక్కడే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 12 గంటలకు రెడ్డి గాండ్ల కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొననున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## తాడిచెర్ల ఉన్నత పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

*మల్హార్ రావు, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా విద్యాధికారి రాజేందర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులు తగిన ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడిన జిల్లా విద్యాధికారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు దారి వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ తిరుపతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు

### పిఎసిఎస్ చైర్మన్ ఇప్పమొండయ్య

*మల్హార్‌రావు, ప్రభాతవార్త*



మండలంలోని కొండం పేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించనున్నారని సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు.

## ముందస్తు వివాహ వేడుకలలో పుట్ట దంపతులు

*మల్హార్‌రావు, ప్రభాతవార్త*



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల సమ్మయ్య కుమార్తె శ్రీలేఖ వంశీ ముందస్తు వివాహ వేడుకలు బుధవారం నిర్వహించగా కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ శైలజ దంపతులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆయుబ్ ఖాన్ , మహిళా నాయకురాలు పంతగాని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*మహాముత్తారం,ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామన్ పల్లి గ్రామ కూడలిలో అడవి ముత్తారం పోలీస్ ఆధ్వర్యంలో ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ బుధవారం సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసులు మండల ప్రజలకు ఓటీపీ లను వేరే వారికి చెప్పడం ద్వారా జరిగే నేరాల గురించి మరియు అనవసరపు లింకులను ఓపెన్ చేయడం వలన కలిగే అనర్థాల గురించి ఎటిఎం ల ద్వారా జరిగే నేరాల గురించి మరియు ఎటువంటి సైబర్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసినట్లయితే చాలావరకు ప్రయోజనం ఉంటుందని తెలియజేశారు. వారి వెంట స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పెద్దఆర్లగూడెం గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కుప్పిలి రాజేశ్వరి (30) అనే గృహిణి మృతిచెందింది. మృతురాలు రాజేశ్వరి రోజు వారీలాగా చేపలు విక్రయించేందుకు టీ.వీ.ఎస్ ద్విచక్రవాహనంపై వెనుక కూర్చొని వెళ్తుండగా పెద్ద ఆర్లగూడెం గ్రామసమీపంలో ప్రమాదవశాత్తు టీ.వీ.ఎస్ పై నుంచి కిందకు రోడ్డుపై పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయమై రక్తస్రావం జరిగింది. స్థానికులు 108కు సమాచారం అందించగా ఆమెను 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలు రాజేశ్వరికి భర్త, ఇద్దరు ముక్కుపచ్చలారని కుమార్తెలు ఉన్నారు. రాజేశ్వరి మృతితో దుమ్ముగూడెం గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## నేడు ఆర్లగూడెం మాజీ సర్పంచ్ సంతాప సభ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కొర్సా రమేష్ సంతాప సభ గురువారం పెద్దఆర్లగూడెం గ్రామంలో ఆయన స్వగృహం నందు సంతాప సభ నిర్వహిస్తున్నట్లు సీపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సర్పంచ్ రమేష్ సంతాప సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్, పలువురు నేతలు హాజరవుతున్నారని సీపీఐ పార్టీ శ్రేణులు, నాయకులు అభిమానులు కొర్సా రమేష్ సంతాప సభకు హాజరవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యాబోధనకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

విద్యార్థులు విద్యలో అభివృద్ధి చెందేలా విద్యాబోధనకు ప్రభుత్వ పాఠశాలలు పెద్దపీట వేస్తున్నట్లు నర్సాపురం పాఠశాల కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని నడికుడి, ధర్మారం, డీ.కొత్తగూడెం పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి విద్యార్థులకు పాఠశాలలో అందుతున్న విద్యాసౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధర్మారం పాఠశాలలో విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ అందించడం పట్ల ప్రధానోపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్, వెంకటేశ్వరరావు, సుశీల, వెంకటేష్, రమేష్‌బాబు, శ్రీరాములు, నాగేంద్రకుమార్, అనురాధ, సీఆర్‌పీజీ దుర్గారావు, పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు భారీగా బంగారు ఆభరణాలు బహూకరణ

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారికి బుధవారం భక్తుల ద్వారా బంగారు ఆభరణాలు సమకూరాయి. ముందుగా దేవస్థానంలోని నిత్యకళ్యాణమూర్తులకు రాగిపై బంగారుపూత, రత్నాలు కలిగిన కవచాలు, ఆయుధాలను విజయనగరకు చెందిన పెంపాటి సత్యనారాయణమూర్తి, వెంకటరత్న దంపతులు బ హూకరించారు. వీటి విలువ రూ.3,10,000లు అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆభరణాలతో వచ్చిన దాతలకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి ఆభరణాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి నిత్యకళ్యాణమూర్తులకు ధరింపజేశారు.

అనంతరం దాతలకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా విజయ వాడలోని మాచవరంకు చెందిన ఏ. భాస్కరం స్వామి వారికి బంగారు ముత్యాలదండ,

బంగారు చైను బుధవారం సాయంత్రం దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావులకు సమర్పించారు. వీటి విలువ రూ.1,39,000లుగా తెలియజేశారు.

ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక అంతరాలయ పూజా, వేదశీర్వచన కార్యక్రమాల ఏర్పాట్లను గావించారు.

# శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిద్దాం

ప్రభాతవార్త బాలసముద్రం :

విద్యార్థి అమరవీరుల సంస్మరణసభ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, తమ అమూల్యమైన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, విద్యార్థి వీరుల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా శాస్త్రీయ విద్య ,సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ అలువాల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పాలకులు విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన, సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయికరించి, భావిభారత పౌరుల మెదళ్లలో కుల,మత విష బీజాలు నాటుతూ, పౌరుల ప్రశ్నించే తత్వాన్ని,ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, దేశ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేస్తూ, విద్యార్థులను కుల, మతోన్మాదులుగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల గత మూడు సంవత్సరాల 6,500 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై నిర్లక్ష్యం వహిస్తూ, దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలు దూరం




చేస్తూన్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జె.సి.ఎస్) ,శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్ ,దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న లను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, హర్ష, బాలు, వంశీ, శివాజీ, కార్తీక్ లు ప్రసంగించగా నాయకులు మనోహర్, రాఘువ, రాజేష్ ,ప్రకాష్, వినయ్, అజయ్, సాహితి, చందన, వైష్ణవి, నందిత, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఆరోగ్య పరీక్షలు

ప్రభాతవార్త బాలసముద్రం

ఆర్టీసీ ఉద్యోగుల జీవిత భాగస్వాముల సహకారంతోనే సంస్థ అభివృద్ధి చెందుతుందిఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను ఆర్టీసీ ఉద్యోగుల జీవిత భాగస్వాముల సహకారంతోనే సంస్థ అభివృద్ధి చెందుతుందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. బుధవారం 06.11.2024 ఉదయం వరంగల్1 డిపో డిస్పెన్సరీలో ఆర్టిసి ఎండి సజ్జనార్ గారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఉద్యోగి జీవిత భాగస్వామికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ఆయనప్రారంభించినారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి.విజయభాను గారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆహార నియమాలు పాటించాలన్నారు. ఉద్యోగులు డ్యూటీకి వచ్చే సమయంలో వారి ఆరోగ్య రక్షణ కోసం రుచికరమైన భోజనం అందించడం వారి యోగక్షేమాలు చూసేందుకు వారు కూడా ఆరోగ్యంగా ఉండడానికి ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం వరంగల్1 డిపో ప్రతి ఒక్క ఉద్యోగి ఉపయోగించుకొని వారి జీవిత భాగస్వాములను మరింత ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్(వీ) కేశరాజు భాను కిరణ్



గారు, డిప్యూటీ రీజినల్ మేనేజర్( ఎం) మాధవరావు గారు, వరంగల్1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు గారు, అసిస్టెంట్ మేనేజర్ చిమ్మని సంతోష్ కుమార్ గారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు

ప్రభాతవార్త బాలసముద్రం

పెండింగ్ లో ఉన్న .. 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఏబివిపి జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు ఎబివిపి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో భారీ ఎత్తున నయీమ్ నగర్ పెద్ద మోరి దగ్గర రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ..ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ లను ఇంతవరకు రిలీజ్ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.






## మృతుల కుటుంబాలను పరామర్శించిన అంబటి

కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని బిచ్చనాయక్తండా, అర్పణపల్లి గ్రామాల్లో ఇటీవల మృతుచెందిన వారి కుటుంబాలను డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్రెడ్డి బుధవారం పరామర్శించారు. చిచ్యానాయక్తండాలో ధారావత్ లక్ష్మణ్ మృతి చెందగా ఆ తండాకు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అర్పనపల్లి గ్రామంలో భోగ అనిల్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా మహేందర్రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంధసిరి శ్రావణ్, గొల్లపెల్లి మహేందర్, సాంబయ్య, భీముడు, కుమారస్వామి, శ్రీనివాస్రెడ్డి, అజ్మీరా సురేష్, నేతాజి, లక్ష్మణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రెస్క్లబ్ బాధ్యులు

ప్రభాతవార్త-సుబేదారి:

ప్రెస్క్లబ్లో గలాటా సృష్టించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై ప్రెస్ క్లబ్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మంగళవారం,బుధవారం ప్రెస్క్లబ్లో కొందరు జర్నలిస్టులమంటూ ప్రవేశించి ప్రెస్క్లబ్ బాయ్ని దుర్భాషలాడటమే కాకుండా అక్కడే ఉన్న కోశాధికారి అమర్ ఇదేంటని అడిగినందుకు ఆయనపై సైతం దురుసుగా ప్రవర్తించి అక్కడినుండి వెళ్లిపోయిన ఒక వ్యక్తి.మంగళవారం సాయంత్రం వివిధ సామాజిక మాధ్యమాలలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జర్నలిస్టులను గౌరవించాలని,పద్ధతి మార్చుకోవాలని డీజేఎఫ్ పేరిట తప్పుడు ప్రకటన చేశారు.బుధవారం ఉదయం కొందరిని వెంట వేసుకు వచ్చి క్లబ్లో హంగామా చేస్తూ అక్కడ ఉన్న క్లబ్ బాధ్యులు,పలువురు జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడారు.మాకు ఇక్కడకు వచ్చే హక్కుంది మిమ్మల్ని అడగటానికి మీరెవరంటూ దురుసుగా ప్రవర్తించారు.గౌరవ ప్రదమైన జర్నలిజం వృత్తిపట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా ప్రవర్తించే ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని నిర్ణయంతో వెంటనే జరిగిన సంఘటనలను పోలీస్ కమీషనర్కి వివరించి,సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగింది,విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సుబేదారి ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని కోరారు.నకిలీ విలేఖరుల విషయంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# అణగారిన వర్గాల సమన్యాయం కోసమే చేపట్టిన కులగణన

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి

సంగెం, నవంబర్ 6, ప్రభాతవార్త

అనగారిన వర్గాల సమన్యాయం కోసమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల గణన చేపట్టిందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 6వ తేది నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమం సందర్భంగా గీసుగొండ మండల పరిధిలో గల ఎస్ఎస్ గార్డెన్లో బుదవారం రోజున సంగెం, గీసుగొండ మండలంతో పాటు 15, 16, 17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల కార్యకర్తల ఇష్టాగోష్టిలో తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ పలు అంశాల కుల గణన సర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రకాష్రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సమగ్ర కుల గణన కార్యక్రమం చేపట్టిందని అన్ని కులాలకు గనణ జరిగితే ఏ కులంలో ఎందరు ఉన్నారో వారికి ఏ న్యాయం చేయాలనే నిర్ణయం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని ఒక్కటొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన మేరకు కుల గణన సర్వేను చేపట్టిందని ఈ కులగణనపై గతంలో చాలా మంది మాట్లాడారే తప్ప ఆచరణలోకి తీసుకురాలేక పోయారన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు లక్షల 45వేల కోట్ల అప్పుల భారాన్ని మోపిందని కేసిఆర్ కుటుంబ పాలనపై దుయ్యబట్టారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సర్పంచ్ ఎన్నికల్లో వర్గాలు లేకుండా సమిష్టిగా పనిచేస్తూ తమ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతలు బరితెగించి అబద్దాలు ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి మల్లించేలా మాట్లాడుతున్నారని వాటిని ఆయా మండలాల సీనియర్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలకు వివరిస్తూ గతంలో కేసిఆర్ కుటుంబ పాలనలో చేసిన తప్పుడు పనులను ఎత్తి చూపుతూ ప్రజలకు వాస్తవాలను వివరించాలని గ్రామాలల్లో ప్రజలను చైతన్యవంతులు చేసి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని త్వరలోనే యాసింగి పంటకు రైతు భరోసానిస్తుందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. పరకాల నియోజకవర్గంలో 101 కోట్ల 79లక్షల 20432 రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిందని మరో వంద కోట్ల నిధులతో నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో వారికి ఫ్రీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్మేళాను త్వరలో చేపడుతామని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని ఆహ్వానించి భూములు కోల్పోయిన రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాలని కోరడం జరిగిందని త్వరలోనే వారికి వంద గజాల స్థలం ఇప్పిస్తామని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కూడా ఇప్పిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ఇంటింటి కుటుంబ సర్వేతో పాటు రాష్ట్రంలో చేపడుతున్న కాంగ్రెస్ విధానాలను కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి భలంగా తీసుకొని పోవాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# పనులు నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*.ములుగు జిల్లా ప్రభాత వార్త,*

ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండ్సింగ్ అయినవి, పెండింగ్ ఎన్ని ఉన్నవి వాటికి గల కారణాల పై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఐటిడిఏ అధికారులతో బిటి రోడ్లు, విద్య మోలిక సదు పాయాలు, విబీలీ సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, దీలీనీగి గ్రాంట్లు, అభివృద్ధి పనుల పై సమీక్షించారు మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండ్సింగ్ చేయాలనీ, అభివృద్ధి పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా



జరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 తేదీ లోపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రమ్, ఎస్ఓ రాజ్ కుమార్, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో పామాయిల్ తోటను ధ్వసం చేసిన దుండగులు

**లక్ష రూపాయల ఆస్తి నష్టం**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**దుండగులపై చట్టరీత్య చర్య తీసుకోవాలి**

**పామాయిల్ తోట యజమాని భూమిరెడ్డి**



**ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని జవహర్ నగర్ గ్రామ శివారులో 1872/3 సర్వే నెంబర్ లో గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామానికి చెందిన కొమురెల్లి భూమిరెడ్డి కుమార్తె ప్రియాంకకు చెందిన 5 ఎకరాల భూమిలో పెట్టిన పామాలయిల్ తోటను ములుగు మండలం పాల్సాబ్ పల్లికి చెందిన పత్తిపల్లి కోటేశ్వర్ రావు అతని సోదరులు మరికొంత మంది దుండగులు వచ్చి ధ్వంసం చేసినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో సబ్సిడీ అమౌంట్‌తో పామాయిల్ సాగు చేసేందుకు రూ. 50 వేలతో సుమారు 200 ల పామాయిల్ మొక్కలను గత వారం రోజుల క్రితం నాటమని, వీటిని వేర్లతో సహ పీకి వేసి ధ్వసం చేశారని ఆయన ఆవేదన చెందారు. గ్రామానికి చెందిన కొంత మంది రైతులు మాకు సమాచారం ఇవ్వగా పామాయిల్ తోటకు వెళ్లి చూడగా, 5 ఎకరాల్లో ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. పామాయిల్ మొక్కలకు రూ. 50 వేలు, నాటిన కూళ్లు రూ. 20 వేలు మరియు దున్నుడు కూళ్లు రూ. 30 వేలు మొత్తం లక్షరూపాయలు నష్టం జరిగిందని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో సదరు వ్యక్తి నా భూమిలోకి వచ్చి ఈ భూమి నాదేనని దౌర్జన్యం చేశాడని, తనపై దాడి చేయగా తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విచారణ జరిపి కోటేశ్వర్ రావుపై కేసు నమోదు చేశారని అన్నారు. అదే సమయంలో అతడు తనను చంపుతానని బెదిరింపులకు గురి చేశాడని, అందులో భాగంగానే తన పామాయిల్ తోటను ధ్వసం చేశాడని, తనను కూడా చంపుతాడనే భయం ఉందని ఆయన పేర్కొన్నారు. మేము పొలం వద్దకు వెళ్లాలంటే భయంగా ఉందని, అతనితో మాకు ప్రాణ భయం ఉందని భూమిరెడ్డి తెలిపారు. తన పట్టా భూమిలో ఉన్న పామాయిల్ తోటను ధ్వసం చేసి, రూ. 1 లక్ష నష్టం చేసిన పత్తి కోటేశ్వర్ రావు, అతని సోదరులతో పాటు మరికొంత మంది దుండగులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని భూమిరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కుల గణన పేరుతో విశ్వబ్రాహ్మణులను దగా చేస్తున్న ప్రభుత్వం

*ములుగు, నవంబర్ 6, ప్రభాత వార్త*

ములుగు జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల పై రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరుతో జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించారు. బుధవారం రోజున నిర్వహించిన విశ్వబ్రాహ్మణ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ఎలుకతుర్తి రాజన్న విశ్వబ్రాహ్మణుల జాతిని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పేరుతో విశ్వబ్రాహ్మణులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తుందని అన్నారు. తెలంగాణలో కుల గణన లో భాగంగా తెలంగాణ విశ్వబ్రాహ్మణులమైన మా జాతిలో ఐదు రకాల చేతి వృత్తుల వారు ఉన్నారన్నారు. ఐదు రకాల చేతి వృత్తులు కలిగిన విశ్వబ్రాహ్మణులు నేడు కుల గణన పేరుతో మా జాతీయులను విడదీయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం



చేశారు. కుల గణన పేరుతో విశ్వబ్రాహ్మణులను వేరు చేయాలని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో దశల వారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఐదు రకాల చేతివృత్తుల విశ్వబ్రాహ్మణుల పై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తూ మా జాతీయుల పై దాడులు చేయడాన్ని మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడివెండి వీరాచారి, శీలమంతుల నరసింహ చారి, బట్టోజు మహేష్, ఎలుకతుర్తి శ్రీహరి, ముగులోజు రమేష్, ఎర్రోజు రవీంద్ర చారి, రామగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు సహకరించాలి

**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బుధవారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడుచింత క్రాంతి కోరారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు సమగ్ర కుటుంబ సర్వే కుల గణన సహకరించాలని క్రాంతి మాట్లాడుతూ, బుధవారం నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో యూత్ కాంగ్రెస్ నాయకులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహాయక చర్యలు అందించాలనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన అనేది ప్రజల స్థితిగతుల పై మెగా హెల్త్ చెకప్, సామాజిక ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించాలని, దృఢ సంకల్పంతో ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షలు వరకు ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల కరెంట్ బిల్,ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వం విద్యార్థులకు డైట్ ఛార్జ్ లు పెంచిన విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకులను , గ్రామ నాయకులు, మహిళా నాయకురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులను వివిధ అనుబంధ సంఘాల నాయకులను కోరారు.



# ములుగు వార్త

## సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి ములుగు ఆర్డిఓ సత్యనారాయణ

*ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు ఆర్డిఓ అన్నారు. జిల్లాలోని రామంజపూర్, గుంటూరు పల్లె, లక్ష్మీదేవి పేట తదితర గ్రామాలలో ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు ఎనుమరేటర్లతో ఆయన మాట్లాడుతూ, ఈ నెల ఆరవ తారీకు నుండి తొమ్మిదవ తారీకు వరకు కుటుంబాల గుర్తింపు జరగా లని అన్నారు. మరుసటి రోజు నుండి ప్రతి కుటుంబం సమగ్ర సర్వే నిర్వహించి సకాలంలో ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఆర్డిఓ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదా నందం, సూపర్వైజర్ సూత్రాల రవి, ఎనుమరేటర్లు ఉన్నారు.

## సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి ములుగు ఆర్డిఓ శ్రీనివాస్

*ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. జిల్లాలోని రామంజపూర్, గుంటూరు పల్లె, లక్ష్మీదేవి పేట తదితర గ్రామాలలో ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు ఎనుమరేటర్లతో ఆయన మాట్లాడుతూ, ఈ నెల ఆరవ తారీకు నుండి తొమ్మిదవ తారీకు వరకు కుటుంబాల గుర్తింపు జరగాలని అన్నారు. మరుసటి రోజు నుండి ప్రతి కుటుంబం సమగ్ర సర్వే నిర్వహించి సకాలంలో ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఆర్డిఓ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం, సూపర్వైజర్ సూత్రాల రవి, ఎనుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## ..చెరుపెల్లి కాలానీలో మంచినీళ్ల బోరు ప్రారంభం

*.మంగపేట నవంబర్ 6 , ప్రభత వార్త ,*

చెరుపెల్లి ( జంగాల ) కాలనీ లో మంచినీళ్ల బోరు ఫెయిల్ కావడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి ఈ కాలానీకి మంచి నీళ్ళ బోరు మంజూరు చేయడం జరిగింది. వెంటనే కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి వెంకన్న, పూజారి నరేందర్,యెంపెల్లి వీరాస్వామి, యెంపెల్లి లాలయ్య గార్లు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహస్వామి, కారం సంతోష్, చెరుపెల్లి గ్రామస్థులు యెంపెల్లి సూర్యం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన హాస్టళ్ల సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకో...?





**కాటాపురం హాస్టల్ సమస్యలపై పరిష్కారం ఏది**
**పల్లె నిద్రలో సైతం తెలిపినా స్పందించని అధికారులు**
**ఈ హాస్టలేనా, మిగతా హాస్టళ్లలో కూడా సమస్యలు ఇంతేనా**
**డైనింగ్ హాల్ లేక వరండాలోనే భోజనం చేస్తున్న విద్యార్థులు**

**తాడ్వాయి, నవంబర్ 6, ప్రభాతవార్త:** గిరిజన పిల్లలు చదువుకునే హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకో అని అంటున్నారు. చాలా కాలంగా సమస్యలను పట్టించుకోవడం లేదంటున్నారు. ఇబ్బందులు పడటం విద్యార్థులకు అలవాటు అయింది. మండలంలోని కాటాపురం హాస్టల్లో రెండు పాత బల్డింగ్‌లు శిథిలావస్థకు వచ్చాయి. వాటిని కూలగొట్టాలని పలు దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటి వరకు కూలగొట్టిన దాఖలాల్లేవు . విద్యార్థులకు డైనింగ్ హాల్ లేక శిథిలావస్థకు చేరిన భవనం వరండాలోనే భోజనం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే ఆ భవనం ఎప్పుడు కూలుతుందో తెలియదు. కాటాపూర్ హాస్టలేనా మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న ఈ హాస్టలేనా, అడవిలో నడుస్తున్న కొడిసెల, బయ్యక్కపేట, కాల్వపల్లి హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు కూడా ఈ విధంగా ఉన్నాయా అని గిరిజన సంఘాలు నాయకులు ప్రశ్నిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఎండ ఉంటుంది కాబట్టి ఆరు బయట కూర్చొని భోజనాలు చేస్తున్నారు. వర్షాలు కురిస్తే మాత్రం పాడు బడిన బంగ్లాలోకి వెళ్తున్నారు. ఐటిడిఏ అధికారులు కానీ, మండల అభివృద్ధి అధికారులు కానీ సమస్యలను పట్టించుకునేందుకు ఏనాడు కూడా హాస్టల్స్‌ను సందర్శించిన దాఖలాల్లేవు. గత ఏడాది కూడా పల్లె నిద్రలో మండల ప్రత్యేక అధికారి పల్లె నిద్ర చేశారు. సమస్యలు విని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ పరిష్కారం కాలేదు. గత నెలలో కూడా పల్లె నిద్ర కోసం ఎంపివో సందర్శించారు. సమస్యలను యదావిధిగా విని వెళ్లారు. ఇప్పటి వరకు 15 రోజులు దాటిపోయింది. సమస్యలు పరిష్కారం అవుతాయని విద్యార్థులు, అటు నిర్వాహకులు ఎదురు చూపులతోనే కాలం గడుపుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నాకానీ హాస్టళ్లలో సమస్యలు మాత్రం పరిష్కారం కాకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న ఈ హాస్టల్ పరిస్థితే ఇలా ఉంటే దూరంగా ఉన్న హాస్టళ్ల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందోనని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. హాస్టల్స్ సమస్యలు వివిధ దినపత్రికల్లో ప్రచురితమయితే ఐటిడిఏ డిడి పోచం పట్టించుకోకున్నా కనీసం ప్రాజెక్టు అధికారైనా హాస్టల్స్‌ను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

: డిప్యూటీ తాహసిల్దార్ కే, సతీష్
గోవిందరావుపేట|ప్రభాతవార్త



బుధవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్ చేసి, పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఇంటినీ పరిశీలించాలని డిప్యూటీ తాహసిల్దార్ సూపర్వైజర్ కె.సతీష్ తెలిపారు. గ్రామస్తులందరూ ఎన్యుమారేటర్లు అడిగిన వివరాలను ఇచ్చి, సమగ్ర ఇంటింటి సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనుమరేటర్స్ కిషోర్, చల్వాయి పంచాయతీ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులకు సన్మానం


ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :



పారెస్ట్ ములుగు డివిజన్ సూపరిండెంట్ గడ్డం శ్రీధర్ గౌడ్ గారిని మరియు జూనియర్ అసిస్టెంట్ పోశాల ఉషశ్రీ గౌడ్ లను కల్లు గీత కార్మిక సంఘం ప్రతినిధులు సన్మానం చేశారు

## ..మండలం లో గ్రంధాలయ సంస్థ చైర్మన్ పర్యటన

మంగపేట ప్రభాతవార్త 06,11,



మంగపేట మండలంలో గురువారం మంగపేట మండల కేంద్రం లోని గ్రంధాలయ కార్యాలయాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గురువారం సదర్శిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైలా జయారంరెడ్డి విలేకరులకు తెలిపారు. అనంతరం షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నారు కావున ఈ కార్యక్రమానికి మండలం లోని... జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, అన్ని గ్రామాలలోనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు రావాల్సింది గా కోరారు.

## ఎస్సెస్సీ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలి : డిఇఓ సత్యనారాయణ

చౌటుప్పల్, నవంబర్ 6 ప్రభాతవార్త

రానున్న ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. తూప్రాన్‌పేట, ఆసోనిగూడెం, ఎస్.లింగోటం కొయ్యలగూడెం పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల పఠన అభ్యాసన ప్రక్రియను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరీక్షల కార్యదర్శి పాండునాయక్, ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త



## డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

.ఏటూరునాగారం రూరల్ ప్రభాత వార్త,





స్థానిక జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం ఉన్నత పాఠశాలలో " డ్రగ్స్ రహిత తెలంగాణ" కోసం ఉదయం వాల్ పోస్టర్ ను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య, హెడ్ మాస్టర్ వి. సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు" యాంటీ డ్రగ్ సోల్జర్ " గా పని చేయాలని, మంచి అలవాట్లను అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు, హెడ్ మాస్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఉత్తమమైన సమాజానికి పాఠశాలే ప్రారంభం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సుమన్ శ్రావణ్, నాగరాజు, రమణ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ బీ ఐ బ్యాంక్ ముందు కార్మికులు ఆందోళన

మంగపేట నవంబర్ 6, ప్రభాత వార్త,





మంగపేట మండలం కమలాపురం బిల్ట్ లో పనిచేసిన కార్మికులను యాజమాన్యం, జేఏసీ నాయకులు మోసం చేశారని దీనిని నిరసిస్తూ బుధవారం కమలాపురం లోని ఎస్ బీ ఐ బ్యాంక్ ముందు కార్మికులు ఆందోళనకు దిగారు. అదే విధంగా బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందించారు. బిల్ట్ కు సంబంధించిన అకౌంట్ లో కార్మికులకు సంబంధించిన డబ్బులు ఉన్నాయని వాటిని కజేయడానికి కొందరు జేఏసీ నాయకులు చూస్తున్నారని వారికి డబ్బులు ఇవ్వకుండా చూడాలని కార్మికులు ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ ను కార్మికులు కోరారు. అదేవిధంగా బిల్ట్ కార్మికులకు సంబంధించిన యూనియన్ కార్యాలయాలు అమ్మడానికి కానీ, అద్దెకు ఇవ్వడానికి కానీ చేయకూడదని గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని సమర్పించారు. మేము బిల్ట్ లో పని చేశాము. జేఏసీ నాయకులు మొసలవాళ్ళ నష్టపోయిన కర్మికులం గతంలో బిల్ట్ నడిసిన కాలంలో కర్మికులమైన మేము మా స్వంత డబ్బులు వేసుకుని కార్మిక సంగాలను ఏర్పాటు చేసుకుని సంఘం కోసం కార్యాలయాలను నిర్మించు కున్నం, దాన్ని కొందరు నాయకులు కార్యాలయాలను అమ్ముకోవాలని చూస్తున్నారని, దయచేసి కార్యాలయాలను అమ్మలన్న, అద్దెకు ఇవ్వాలని చూసినా వారిపై చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు.

# పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం



ప్రభాతవార్త-సుబేదారి: జీవితాన్ని తీర్చిదిద్దేది పుస్తకమే సమాజ మార్పులోనూ ముఖ్యపాత్ర పోషిస్తుంది.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తక పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.జాతీయ పుస్తక వారోత్సవాలు,బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను ఎంపీ డాక్టర్ కడియం కావ్య దంపతులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం అవుతుందని అన్నారు.పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని,సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని,పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు,ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితలు పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని,ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు.పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈబీ నెంబర్లను స్టిక్కర్లపై తప్పనిసరిగా వేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి రాజకీయ సర్వే కొరకు జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ పాలకుర్తి మండలకేంద్రం, లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని పర్యటించి పరిశీలించారు. సుమారు 150ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు సహకరించాలన్నారు. సర్వే చేసినట్లుగా ప్రతీ ఇంటిపై తప్పనిసరిగా స్టిక్కర్‌ను అంటింప చేస్తామన్నారు. సర్వేకు కావాల్సిన పత్రాలను ముందుగా సిద్ధం చేసి ఉంచుకోవాలని తెలియచేశారు. 9వ తేదీ నుంచి సర్వే ఫారంతో ప్రతీ ఇంటికి వచ్చి సమగ్రంగా సామాజిక కుటుంబ వివరాలను నమోదు చేస్తామన్నారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్‌చార్జి ఆర్డీవో సుహాసిని, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

ల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.బుధవారం అంతర్జాల నెట్ సేవలపై బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్లు తో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల వరకు ఇంటర్నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అన్ని ఆన్‌లైన్ సేవలు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విధానాలు ప్రతి వ్యక్తికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పలిమేల, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని టవర్లు ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు జారికి చర్యలు తీసుకుంటామని జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 189 గ్రామ పంచాయతీలకు అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నాయని మిగిలిన గ్రామ పంచాయతీలకు సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ సర్వీస్ ప్రొవైడర్లు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెగబడుతున్న భూ కబ్జాదారులు

**బరితెగిస్తూ తిరుగుతున్న రియాల్టర్లు**

**అమాయకుల గుండెల్లో గుబులు**

**పోస్టల్ కాలనీలో ప్లాట్లను చదును చేసిన గుర్తు తెలియని వ్యక్తులు**

**మాజీ సిపి రంగనాథ్ శర్మ విరిసిన కోరలు చిగురుస్తున్నాయా...**

**ఇప్పటికైనా సిపి అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక దృష్టి సారించాలి**



ప్రభాతవార్త-సుబేదారి: హనుమకొండ హంటర్‌రోడ్‌లోని పోస్టల్ కాలనీలో గల సర్వే నెం.227 శాయంపేట జాగీర్ శివారు కాజీపేట మండలంలో గల దాదాపు రెండు ఎకరాలను సోమవారం రోజు మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు ఈ ప్లాట్ల చదును చేసి చెత్తను పోగు చేసి కాలపెట్టారు.దానితోపాటు కొన్ని ప్లాట్ల యొక్క బేస్మెట్లు నాటుకున్న కనీలను జెసిబిల సహాయంతో తీసేశారు.దీనివల్ల ప్లాట్ల యాజమాన్యులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఇంతటి దారుణాలకు పాల్పడే భూకబ్జాదారులను వెంటనే శిక్షిస్తూ వారి వద్ద పరిహారాన్ని కూడా ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సిహెచ్ సత్యనారాయణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం

## బిసిలు తమ వివరాలను నమోదు చేసుకోవాలి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు





మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి బిసి కులగణన నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు బుధవారం స్థానిక మున్నేరువాగులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళినాయక్‌ల ప్లెక్సీలకు పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 70ఏళ్లుగా దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ముఖ్యంగా గత పది సంవత్సరాల కాలంలో బిసిలకు జరిగిన అన్యాయాన్ని రూపుమాపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామం అన్నారు. విద్య, వైద్య, రాజకీయ పదోన్నతుల రంగాల్లో బిసిలు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు. 119బిసి కులాల్లో చలావరకు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బిసిలకు తీవ్ర అన్యాయం చేసిన మోడి సర్కార్ ప్రస్తుత బిసి కులగణనకు చట్టబద్ధత కల్పించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఏదిఏమైనా బిసి కులగణన ద్వారా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బిసిలందరు వినియోగించుకొని మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, తోట వెంకన్న, చిర్రగోని ఉదయ్‌ధీర్, సాయికిరణ్‌నేత, గుంజె హన్మంతు, బాలరాజు, చంద్రశేఖర్, మల్లేష్, కృష్ణ, ప్రణయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిఎల్‌పిఓ,ఎంపీఓ సాక్షిగా చికెన్ సెంటర్ నిర్వాహకుడి దాష్టికం

## నిర్వాహకుని కుమారుడి దాష్టికం

సంగెం, నవంబర్ 6, ప్రభాతవార్త

సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో గల ఎన్టీఆర్ చౌరస్తాలోని సర్వే నెంబర్ 563లోని (1-23గుంటలు) కోట్ల విలువ చేసే ఎకరా ఇరవై మూడు గుంటల ప్రభుత్వ భూమిని ఆయా పార్టీలకు చెందిన స్థానిక నాయకులు స్థానిక వ్యాపారాలు చేసుకుని వారు ఇట్టి స్థలంలో చిరువ్యాపారాల పేరుతో డబ్బాలు,హోటళ్లు వివిధ రకాల చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకొని వీటిపై స్థానిక గ్రామపంచాయతీకి పన్ను కడుతున్నామనే నేపంతో గత 25 సంవత్సరాల నుండి వ్యాపారాలు నిర్వహిస్తూ ఇట్టి స్థలాన్ని ఆక్రమించుకొనే దశలో నిమగ్నమై ఉన్నారు.ప్రస్తుతం ఇట్టి స్థలం గుంటకు 20లక్షల పైన ధరలు పలుకుతున్నాయి.ఇంత విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడుకోవాలని స్థానిక సర్పంచ్‌లు, గ్రామస్తులు వారిని షాపులు తొలగించాలని వీరికి ఎన్నిమార్లు చెప్పిన కూడా వారినే బెదిరిస్తున్నారు.ఇట్టి విషయనంపై ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఎలాంటి ఫలితం లేకుండా పోవడంతో దీనిపై ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ తీగరాజుపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించాలని డిఎల్‌పిఓ,సంగెం మండల ఎంపీఓ ఈనెల 6న బుధవారం తీగరాజుపల్లి గ్రామానికి పంపివ్వగా గ్రామంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న సదరు ప్రభుత్వ భూమిలో ఆక్రమణ నిర్మాణాల కట్టడాలను పరిశీలించారు.భూమి చుట్టూగా ఉన్న హద్దులను పరిశీలించారు.ఇట్టి హద్దుల లోపల నిర్మించిన కట్టడాలు ప్రభుత్వ భూమిలోనే ఉన్నట్లుగా డిఎల్‌పిఓ భావించారు.గతంలో ప్రభుత్వ స్థలంలో షాపులు పెట్టుకొని నిర్వహిస్తున్న వాటిని కూడా పరిశీలిస్తున్న క్రమంలోనే అక్కడే ఉన్న మదీన చికెన్ సెంటర్‌ను పరిశీలిస్తున్నారు.ఈ క్రమంలో షాపు నిర్వాహకున్ని డిఎల్‌పిఓ అతనుకు



ఉండబడిన షాపు పత్రాలను చూపించామని అధికారులు విచారణ చేస్తున్న క్రమంలో షాపు యాజమాని కుమారుడు శనికవేశంతో ఆగ్రహోత్తుడై అధికారుల సమక్షంలోనే స్థానిక మాజీ సర్పంచ్‌ను సొసైటీ డైరెక్టర్ కుమారులపై దాష్టికానికి పురమాహించాడు.అత్యంత దారుణంగా వక్రత మాటలు ఉటాంకిస్తూ వారిపై దాడి చేయడానికి ఇనుప పైపు ఉడబెరుకుచుండగా కుమారుడు తండ్రి కుమారున్ని నివారించి అక్కడి నుండి షాపు వెనుకాలకు తీసుకొని పోయాడు.ఈ ఘటనను గమనించిన డిఎల్‌పిఓ వేదావతి తక్షణమే ఇక్కడ ఉన్న వ్యాపారస్తుల డబ్బాలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి మమతకు ఆదేశాలు ఇచ్చారు.ఇట్టి సంఘటనతో గ్రామస్తులు అసహనంతో వెనుతిరిగారు.ఈ దాష్టిక ఘటనపై సంగెం పీఎస్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ప్రభుత్వ భూమిలో నిర్వహిస్తున్న షాపులను కట్టడాలను తక్షణమే తొలగించి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించండి

## నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్

### కుల గణన సర్వే ను ప్రారంభించిన మేయర్ కమిషనర్

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమం బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ రామన్నపేట లోగల కుంటి భద్రయ్య ఆలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర మేయర్.. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్రం లో సమగ్ర కుల గణన సర్వే నిర్వహించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కుల గణన అంశాన్ని చేర్చడం ఇచ్చిన హామీకి కట్టుబడి తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి గా కుల గణన చేపట్టడం హర్షణీయం అని , స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రధానిగా పనిచేసిన సమయంలో గరీబీ హటావో నినాదం పేరుతో పేద బడుగు బలహీన వర్గాలకు ఇళ్లను అందజేసిన ఘనత ఇందిరమ్మకు దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరగాలని దేశ సంపద అన్ని వర్గాలకు చేరాలని రాహుల్ గాంధీ ఆలోచన అని, ప్రజలందరూ సరైన విధానంలో ఆలోచించి విద్య, ఉపాధి రాజకీయ అంశాలలో మనకు రావలసిన భాగస్వామ్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని, సమన్యాయం జరగాలంటే కుల గణన జరగాలని , దేశంలోనే ఎక్కడ జరగని విధంగా ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల్లో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇందుకోసం సర్వే నిర్వహణకు గాను ఎన్యుమరేటర్లు నగర వ్యాప్తంగా ఉన్న అన్ని గృహాలను సందర్శించి సర్వే నిర్వహిస్తారని వారు కోరిన సమాచారాన్ని అందించడంతో పాటు కులాలకు సంబంధించి వారి ఉపకులాల సమాచారాన్ని కూడా అందజేయాలని, స్పష్టతతో సమగ్ర సమాచారాన్ని సేకరించి అందజేయాలని సూచించారు. ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఏదైనా గృహం నుండి సమాచార సేకరణ జరగక పోతే తిరిగి మళ్ళీ సర్వే నిర్వహించాలని రిసోర్స్ పర్సన్లు, ఓ బి లు తమ వంతు సహకారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని, మేయర్ తెలిపారు. సమావేశ అనంతరం ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే,స్టికర్ లను గృహాలకు అంటిస్తున్న తీరును మేయర్ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఈ ఈ లు మహేందర్ సంతోష్ బాబు స్థానిక నాయకులు పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి చెరువు పూడికతీత పనులకు చర్యలు తీసుకోవాలి




ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: ఓరుగల్లు భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అధికారులు సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో వివిధ అభివృద్ధి, వాటి పురోగతి కి సంబంధించిన అంశాలపై రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు లో పూడిక తీత పనులను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో అన్నీ చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసిన అనంతరం పూడికతీత పనులు చేపట్టాలన్నారు. చెరువు నీరు బయటకు తీసేటప్పుడు నగరం నుండి వెళ్తున్న మురుగునీటి కాల్వలలో చెత్తచెదారం, ఇతరత్రా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో కల్వర్టు లు ఉన్నచోట్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని తొలగిస్తే ఎక్కడ ఆగకుండా నీరు సాఫీగా వెళ్తుందన్నారు. నగరంలో 382 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భద్రకాళి చెరువులో పూడికతీత చేయకపోవడం వల్ల నీటి సామర్థ్యం తగ్గిందని, వర్షాకాలంలో బొంది వాగు వరద నీరు భద్రకాళి చెరువులో నిలవ ఉండడంతోపాటుగా భూగర్భ జలాలు పెరిగే విధంగా వెంటనే భద్రకాళి చెరువును పూడిక తీయవలసిందిగా నిర్ణయించ మేరకు నీటిపారుదల శాఖ అధికారులు చెరువులో ఉన్న నీటిని తొలగించుటకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాపువాడ వద్ద నుండి ప్రతిరోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకుంటూ కాపువాడ నుండి నాగారం వరకు నాలాల వెంబడి ఉన్న గృహాలకు ఎలాంటి హాని కలుగకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, బల్దియా, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో అధికారుల ద్వారా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుండి అవుట్ ఫ్లో ఉంటుందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్,కల్పన, ఈఈ ఇరిగేషన్ సీతారాం, పలువురు తహసీల్దార్లు, ఐబీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలను విశ్వసించవద్దు



## ఎస్ఐ సురేష్

నర్సింహులపేట, నవంబర్06 : మూఢ నమ్మకాలను విశ్వసించ వద్దని నర్సింహులపేట ఎస్ఐ సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పోలీసు జాగృతి కళాబృందం వారిచే కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రామ్ నాద్ కేకన్ ఆదేశాల మేరకు కళాజాత ప్రదర్శన నిర్వహించామని తెలిపారు.పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వివిధ అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.డయల్ 100, మూఢనమ్మకాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, చైన్ స్నాచింగ్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మద్యం మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు.




# సమగ్ర కుల గణన సర్వే కు ప్రజలు సహకరించాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అయూబ్



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ : కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే( కుల గణన )లో భాగంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 21..27వ డివిజన్ల లో సమగ్ర కుల గణన సర్వే ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అయుబ్, స్థానిక కార్పొరేటర్లు ఎండి పుర్కాన్, చింతాకుల అనిల్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సర్వే ఉద్దేశించి అయూబ్ ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా సంబంధిత అధికారులు అడిగిన ప్రశ్నలకు సమర్థవంతమైన పూర్తి సమాచారం ఇవ్వాలని వారి యొక్క ఆర్థిక స్థితిగతులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా సంబంధిత అధికారులకు సహకరించాల్సిందిగా కార్పొరేటర్లు కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి స్టిక్కరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్స్ కొత్త నియమ, నిబంధనలపై సమావేశం

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : అక్రెడిటేషన్స్ నియమ, నిబంధనల రూపకల్పన నిమిత్తం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన సీనియర్ పాత్రికేయుల కమిటీ రెండో సమావేశం ఇవ్వాళ మసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ఎస్.హరీష్, సీనియర్ పాత్రికేయులు కె. శ్రీనివాస్, ఆమెర్ అలీ ఖాన్, ఆర్.రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ హరి, సమాచార శాఖ ఇంచార్జి డైరెక్టర్ జగన్ లు పాల్గొని అక్రెడిటేషన్స్ కొత్త నియమ, నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు.

# హిస్టరీ అండ్ విభాగం గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త : గోడపత్రికను ఆవిష్కరించిన వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి డిసెంబరు 7నుంచి 9వ తేదీలలో డిపార్ట్‌మెంటన ఆఫ్ హిస్టరీ, టూరిజం మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 49వ యాన్యువల్ కాంగ్రెస్ ఆఫ్ ది ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 43వ యానునయవల్ నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సంయుక్త సమావేశంకు సంబంధించిన గోడపత్రికను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్ ఆచార్య టి.మనోహర్, విభాగ అధిపతి డా.చిలువేరు రాజ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.విజయబాబు, డా.ఎం.బ్రహ్మయ్య, డా.కేవీఎస్.నరేందర్, డా.ఎంకె.సుమంత్, డా.కె.నాగేశ్వర్‌రావు, డా.ఎ.కుమారస్వామి, డా.బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి**

*జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :*

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు గూడూరి సింధూజ కోరారు. బుధవారం జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అత్యవసర సమావేశంలో సింధూజ మాట్లాడుతూ అతిథి అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు లేకపోవడం వల్ల కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆర్థిక ఇబ్బందులు పడుతూ బాధ్యతలు నిర్వర్తించడం వలన కొంతమంది అతిథి అధ్యాపకులు మానసికంగా ఎంతో ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఇందులో భాగంగానే ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్‌సైన్స్, చరిత్ర బోధిస్తున్న అతిథి అధ్యాపకురాలు రాధ బ్రెయిన్‌స్ట్రోక్‌తో ప్రస్తుతం యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలా ఎంతోమంది అతిథి అధ్యాపకులు మానసికంగా పని ఒత్తిడికి



గురవుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించినా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతినెలా వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్ని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు. అతిథి అధ్యాపకులు కూడా ఆందోళనకు గురికాకుండా సంయమనం పాటించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మనకు అండగా ఉంటామని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పొందుపరిచినా కానీ అమలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఇంటర్‌బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కారణం..:**

రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కూడా ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇప్పటివరకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబ పోషణ భారంగా ఉందని అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు గూడూరి సింధూజ ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రూ.42వేల నెలసరి వేతనం సంవత్సరం మొత్తం ఇచ్చేవిధంగా అమలు చేయాలని, సుమారుగా 11సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులను గాంధీభవన్‌లో కలిసి విన్నవించినట్లు తెలిపారు. ప్రొ.కోదండరాం, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వంటి వారి సలహా మేరకు రాష్ట్రవ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు. సమావేశంలో అతిథి అధ్యాపకులు స్రవంతి, సతీష్, రాజు, దేవేందర్, ఇస్సాక్, బల్గూరు రాజు, వసీమా తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రమాదకరంగా మారిన రోడ్డు గుంత

*తరిగొప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రం పోతారం గ్రామం నుంచి అక్కరాజుపల్లి వెళ్లే దారిమధ్యలో రోడ్డుపక్కనే పెద్ద గుంత ఏర్పడి ఏళ్లుగడుస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రయాణీకులు అంటున్నారు. చీకటిపడితే ఈదారిగుండా ప్రయాణించే వారు గుంతలో పడి గాయాలపాలైన వారు చాలామంది ఉన్నారని, ప్రమాదాలుజరిగి ప్రాణనష్టం జరిగితే తప్పా స్పందించరా అని వాహనదారులు ప్రజలు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈదారిగుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణిస్తు కూడా ప్రమాద గుంతను పట్టించుకోకపోవడం పట్ల వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ దారిలో ఎదురెదురుగా నాలుగుచక్రాల వాహనాలు వేగంగా వస్తే మాత్రం ఘోర ప్రమాదం సంభవించే ఆస్కారం ఉందని, ఈ రోడ్డువెంట రాత్రిపూట ప్రయాణించాలంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాద కరమైన గుంతను పూడ్చి రోడ్డుకు మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## న్యాయవిజ్ఞాన సదస్సులో చట్టాలపై అవగాహన

*జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త :*




జనగామ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో బుధవారం ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారికి చట్టాల గురించి అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన బాధ్యతలు హక్కుల గురించి వివరించారు. ఈసందర్భంగా ట్రాన్స్‌జెండర్స్ అండ్ సెక్స్ వర్కర్స్ బాధలు, కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి గౌరవ ప్రదమైన జీవితం జీవించడానికి వారికి ఉన్న సమస్యలను రాష్ట్ర న్యాయ సేవా అధికారి సంస్థ దృష్టికి తీసుకుని వెళ్తానని సీనియర్ సివిల్‌జడ్జి తెలిపారు. ఆధార్‌కార్డు, రెంట్‌హౌస్‌లో ఉన్నవారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. ఎక్కువ చదువుకున్నవారు వారికి చదువుకు తగిన ఉద్యోగం దొరికితే గౌరవప్రదమైన జీవితం జీవిస్తామని వారు తెలియచేశారు. జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి సివిల్ జడ్జి సి.విక్రమ్ ట్రాన్స్‌జెండర్ అండ్ సెక్స్ వర్కర్లను జిల్లా న్యాయసేవాధికారి సంస్థలో పారా లీగల్ వాలంటీర్లుగా నియమించుట కొరకు విద్యావంతులు అయిన వారి దగ్గరనుంచి దరఖాస్తులను తీసుకున్నారు.కార్యక్రమంలో లీగలైట్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జ్యోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీహరి పారా లీగల్ వాలంటరీ సిహెచ్.సుందరయ్య, రాములు, ఎంఎఆర్ఐ, ఎన్‌జీవో అనిత ఉష పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లుకాలిన కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

*రఘునాథపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :*



మండలంలోని గబ్బెట గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకొని పెండ్యాల నరేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేలు నగదుతోపాటు 50కిలోల బియ్యాన్ని ఆర్థికసాయాన్ని డాక్టర్ భిక్షపతి, సదానందం అందచేశారు. ఈకార్యక్రమంలో రాంప్రసాద్, కొమురయ్య, పెండ్యాల సత్యనారాయణ, రామాంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

*పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం కొండాపురం పూసల తండ, బొమ్మెర, వల్మిడి, మంచుప్పుల, తీగారం, మైలారం గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్సపొంది ఇంటికి వచ్చిన వారి ఇంటికి, అలాగే మృతిచెందిన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెఇపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చండీక అమ్మవారికి బంగారు పుస్తెలతాడు సమర్పణ

*పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని చండిక అమ్మవారికి 29గ్రాముల 540మిల్లీ గ్రాముల బంగారు పుస్తెలతాడును భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గోలివెంకన్న, సుజాత,గోలి అరవింద్, భానుప్రియ, చల్లా మనోహర్ భవాని వారి కుటుంబ సభ్యులు చండిక అమ్మవారికి రూ.2.20లక్షల విలువైన 29గ్రాముల 540మల్లీ గ్రాముల బంగారు పుస్తెలతాడును ఆలయానికి బహుకరించినట్లు ఈవో తెలిపారు. శ్రీసూక్తి విధానేనా పూజచేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కోమల్ల టోల్‌ప్లాజా వర్కర్స్ నూతన యూనియన్ ఎన్నిక

*రఘునాథపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :*



హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163)పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ ముఖ్య ఉద్దేశమని కోమల్ల టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కోమల్ల టోల్‌ప్లాజా వద్ద టోల్‌ప్లాజాలో పనిచేసే ప్రైవేటు ఉద్యోగులు అందరూ కలిసి నూతనంగా వర్కర్స్‌యూనియన్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా మహ్మద్ సమీర్ అలీ, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి పృథ్వీరాజ్, జనరల్ సెక్రటరీగా గడ్డం కరుణాకర్, జాయింట్ సెక్రటరీగా బండిశ్రవణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రాజు, చాతరబోయిన నాగేష్, కోశాధికారిగా తాళ్లపల్లి ఉదయ్‌కుమార్ లను ఎన్నుకున్నారు. టోల్‌ప్లాజా వర్కర్స్ యూనియన్ ఏర్పాటుపట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తంచేశారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*రఘునాథపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :*

గుర్తుతెలియని వాహనం ఢీకొన ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలకేంద్రంలోని భారత్ గ్యాస్ కార్యాలయ సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన చింతకింది ఎల్లయ్య(70) ఉదయం వరంగల్-హైదరాబాద్ రోడ్డుపై వాకింగ్ చేస్తున్నాడు. ఇదే క్రమంలో జనగామ నుంచి హన్మకొండ వైపు వెళ్లుతున్న గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసంఘటనను ఓ వాహనదారుడు గుర్తించి ఎల్లయ్య ఫోన్ నుంచి కుటుంబ సభ్యులకు ఫోన్‌లో జరిగిన విషయం తెలుపగా సంఘటన స్థలం వద్దకు చేరుకొని చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌యాదవ్ తెలిపారు.

# సమగ్ర సర్వేను పకడ్బంధీగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి**

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి అన్నారు. బుధవారం మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో సర్వే నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు భాగస్వాములై అధికారులకు సహకరించాలన్నారు. సర్వేచేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడపైన కచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపాలని ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. సర్వే పూర్తి చేసిన షెడ్యూల్ ఫారమ్‌ను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఈ డేటా ఇతరులతో పాలుపంచుకోకూడదని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో ఈ నెల 8 వరకు ఇంటింటికి స్టిక్కర్ వేయాలని 9వ తేది నుంచి సమగ్ర సర్వే చేపట్టాలన్నారు. జిల్లాలోని 11 మండలాలల్లో 2లక్షల 64వేల ఇండ్లను సర్వే చేయుటకు 1841 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి నియమించామని తెలిపారు. రిజర్వ్‌లో 184మంది



అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎన్యూమరేటర్లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీవోఏలను నియమించినట్లు తెలిపారు. ఒక్కొక్కరికి 150 ఇండ్లు కేటాయించామని రోజుకు పది ఇండ్లు సర్వే చేయాలని తెలిపారు. కలెక్టర్‌తో పాటు జడ్పీ సీఈవో రాంరెడ్డి, స్థానిక ఎంపిడివో శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) బుధవారం మండలంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఉపాధ్యాయులు తహసీల్దార్ ఎంపిడివోలు ప్రతి ఇంటికి సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన డోర్ స్టిక్కర్లను సిబ్బందితో అంటించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో ప్రశాంత్‌బాబు మండల పంచాయతీ అధికారి రవీందర్‌తో పాటు ఉపాధ్యాయులు ఆయా గ్రామాలలో అవగాహన కల్పించారు. దీంతో గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో సమగ్ర సర్వే కోసం ఒంటిపూట తరగతులను ఉపాధ్యాయులు నిర్వహించారు.

**చెన్నారావుపేటలో....:** సోషల్ ఎకనామికల్ ఇంటింటి సర్వే బుధవారం మండలంలో మొదలైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో సంబంధిత సిబ్బంది సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా బోజెర్వు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్, కారోబార్ సమక్షంలో సర్వే చేపట్టారు. ముందుగా వారు ఇంటింటి సర్వే స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేకు వచ్చిన సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్కు, ధరణి, పట్టాదారు పాస్‌బుక్కు వంటివి చూపించి పూర్తి వివరాలు తెలుపాలన్నారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా సర్వే కొనసాగుతుందన్నారు. ఇందులో ఎన్యుమరేటర్స్ ముదురుకోల సంపత్, గుగులోతు బాలు, పంచాయతీ సిబ్బంది వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

**దుగ్గొండిలో....:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం ఎంపిడివో డా.అరుందతి ప్రారంభించారు. మండలంలోని బందంపల్లి దుగ్గొండి, నాచినపల్లి గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలను సేకరించాలన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు మధు, కవిత, బిక్షపతి, కొండాయిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా బిజెపి వైపు: రాణాప్రతాప్

*నల్లబెల్లి, నబంబర్ 6, ప్రభాతవార్త*

సుస్థిర ప్రభుత్వం, సమర్థపాలన అందిస్తూ ప్రపంచ పటంలో భారతదేశాన్ని అన్ని దేశాలు చూసే విధంగా అభివృద్ధి చేసిన భారతీయ జనతా పార్టీ వైపే దేశప్రజలు ఉన్నారని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లబెల్లి మేఘం, ఇనగల రవి, దైనంపల్లి సుమన్, గోల్కొండ రవి, గుంపెల్లి స్వామి, బొట్ల కిషోర్‌లు బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి రాణా ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 80 సంవత్సరాలు పరిపాలించి దేశ అభివృద్ధి కుంటుపడేయడంతో పాటు ప్రజలకు సుస్థిర పాలనను అందజేయలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. దీనిని గమనించిన ప్రజలు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వల్లే దేశం పురోగమించడంతో పాటు దేశ ప్రజలకు సమన్యాయం జరుగుతుందని గమనించి దేశ ప్రజలంతా బిజెపి వైపే చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దగ్గరికి వస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం పక్కకు పెడితే ఉన్న పథకాలను ప్రజలకు అందకుండా ఉద్దేశారని ఆయన పేర్కొన్నారు. ఇది గమనించిన అటు బిఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీలోకి తండోపతండాలుగా చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రాభోయేది బిజెపి ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్‌గౌడ్, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, పల్లకొండ శ్రీను, తిరుపతి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## రైస్‌మిల్లుల్లో అధికారుల తనిఖీ

*చెన్నారావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని లింగాపురం గ్రామంలో గల కార్తికేయ రైస్‌మిల్లుతో పాటు పలు గ్రామాల్లోని మిల్లులలో సంబంధిత అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అందిన సమాచారం మేరకు సివిల్‌సప్లై డీఎస్‌వో కృష్ణయ్య ఆధ్వర్యంలో మిల్లుల్లో సోదాలు చేపట్టారు. గతంలో చేపట్టిన రికార్డులు పరిశీలించి ప్రస్తుతం ధాన్యం ఎంత ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ సక్రమంగా జరుగాలన్నారు. అవకతవకలు జరిగితే చర్యలు తప్పవన్నారు. అలాగే ప్రస్తుతం మిల్లుల్లో ఉన్నటువంటి బియ్యాన్ని మరోసారి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, డిటి మధుసూదన్, స్వప్న, కిరణ్‌తో పాటు పాల్గొన్నారు.

## నెక్కొండ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి

*నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త*



నెక్కొండ పోలీస్‌స్టేషన్‌ను డిసిపి రవీందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ యొక్క పరిసరాలను, రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా సన్నిహిత పిటిషన్లను చెక్ చేసి పిటిషనర్‌కి న్యాయం చేయాలని చెప్పారు. అదేవిధంగా కేసులను త్వరితగతిన విచారణ జరిపి శిక్షలు పడే విధంగా కొత్త చట్టాల ప్రకారం విచారణ పూర్తి చేయాలని తెలిపారు. సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**-స్పెషల్ ఆఫీసర్ జ్యోతి**

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*



గ్రామ ప్రజలు ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని గ్రామ ప్రత్యేకాధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ఉపాధిహామి పనులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్రింద పనులను గుర్తించి కూలీలకు పని కల్పించేందుకు ఈజీఎస్ సిబ్బంది ఉన్నందున గ్రామంలోని కూలీలందరు ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కూలీ జాబ్ కార్డులు కలిగి ఉండాలని వేసవి కాలంలో చేసే పనుల్లో భాగస్వాములను కావాలన్నారు. ఈజీఎస్ సిబ్బంది ప్రతి కూలికి పని కల్పించాలని ఇందుకోసం ఇప్పటికే గ్రామాలలో ఉపాధిహామి పథకం క్రింద చేయాల్సిన పనులను గుర్తించామన్నారు. పనులు చేసిన కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవితేజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త*



గ్రామా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని పోనకల్, లక్ష్మిపురం గ్రామాల్లో బుధవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు స్మిత, కొండాయిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన సంఘటన మండలంలోని వల్లెనర్సయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు కథనం ప్రకారం వల్లేనర్సయ్యపల్లి గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని అనుమానం రావడంతో సిబ్బందితో గ్రామానికి చేరుకోగా ఇదే గ్రామానికి చెందిన కదురు లింగయ్య ఇంటిముందు రేషన్ బియ్యాన్ని రుద్రగూడెం గ్రామానికి చెందిన తూర్పాటి కుమార్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తూ కనిపించడంతో అతనిని విచారించి తనిఖీ చేయగా 14 బస్తాల రేషన్ బియ్యం అతని వద్ద ఉండటంతో వాటిని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

*భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కంర సత్యనారాయణ రావు చెక్కులను అందజేశారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్లపల్లి(64), గణపురం(72), భూపాలపల్లి(39) మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 175 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.1,75,20,300 విలువైన చెక్కులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. మూడు చోట్ల చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో



అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లుతెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## మద్దతు ధరకు ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి ,జయశంకర్ భూపాలపల్లి*



రైతుల నుంచి మద్దతు ధరకుధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో దాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఏ శాఖల అధికారులతో ప్రొక్యూర్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తించాలని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మాత్రమే రైతులకు బోనస్ దక్కేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కేటాయించిన మిల్లర్లు దిగుమతి లో జాప్యం జరుగకుండా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మార్కెటింగ్ అధికారికి మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ బాండ్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అదనపు డిఆర్డీఓ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల తుది జాబితా తయారు చేయాలి

**సిపిఐ(ఎం) చర్ల మండల కమిటీ అధ్యక్షుడు మచ్చా రామారావు**

*చర్ల: ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి తుది జాబితాను తయారు చేయాలని సిపిఎం పార్టీ చర్ల మండల కమిటీ అధ్యక్షుడు మచ్చా రామారావు అన్నారు. మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈదయ్యకు మెమోరాండం అందజేసారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల అసలైన లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు మానవత్వంతో ఆలోచించి దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కారం నరేష్ బందెల చంటి దొడ్డి హరినాగవర్మ బండారు నరసయ్య తదితరులు ఉన్నారు.

## అందరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

**-బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్**

**కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్గా కణితి రాముడు కో.కన్వీనర్గా ఎం.డీ.జానిపాషాలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నియామక ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మణుగూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్, కో.కన్వీనర్లను జిల్లా అధ్యక్షుడు నియమించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. నూతనంగా నియమించిన కన్వీనర్, కో.కన్వీనర్ కణితి రాముడు, ఎం.డీ.జానిపాషాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... విప్పగూడెం మండలంలోని అందరిని కలుపుకుని బీఆర్ఎస్ పార్టీని ముందుకు తీసుకెళ్తామని, దుమ్ముగూడెంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. తమను నియమించిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, సాగి శ్రీనివాసరాజులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ నాయకులు తునికి కామేష్, కనితి లక్ష్మణ్, దామెర్ల శ్రీనివాస్, సరియం సీతారాం, నోముల రామిరెడ్డి, కొత్తా మల్లేశ్వరరావు, జిలకర్ర గంగరాజు, సురేష్, రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తరలింపును అడ్డుకున్న గిరిజన సంఘాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామపంచాయతీలో అక్రమంగా గ్రావెల్ తోలకాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు అడ్డుకున్నారు. ఏజెన్సీ చట్టాలకు, నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ గ్రావెల్ తోలకాలు నిలిపివేయాలని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రావెల్ తోలుతున్న ట్రాక్టర్లను అడ్డుకుని నిలిపి వేశారు. పలువురు ఏవీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## రెవెన్యూ అదనపు కలెక్టర్ గా అశోక్ కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి*



రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి మొక్కను అందచేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది అదనపు కలెక్టర్ కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి జిఎం కు ఘన సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు నూతనంగా బదిలీపై వచ్చిన జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఢీకొండా ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్, జరుపుల మేఘ నాయక్ , మడికొండ సుదర్శన్, బండి రమేష్, ఎండి అంకుశవాలి, జి ఐలయ్య, టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

*భూపాలపల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*



భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు జవహర్ నగర్ కాలనీ వాస్తవ్యులు, భూపాలపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి తండ్రి కీ.శే.ఎరుకల రాజిరెడ్డి గారు ఇటీవల మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి,గణపతి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. అదే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుసుమ కృష్ణ మోహన్, రిపోర్టర్ కుసుమ చంద్ర శేఖర్ గార్ల తండ్రి కీ.శే.కుసుమ కాంతయ్య గారు ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...వారి వెంట భూపాలపల్లి పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ప్రభాత వార్త పినపాక*

మండల కేంద్రం పినపాక గ్రామానికి చెందిన కోడిరెక్కల బుచ్చమ్మ (65) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందినది. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిసెల రామనాథం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి నగేష్,బోడ తిరుపతి,కోడిరెక్కల సాయి,యాకూబ్ పాషా,బాలసాని రాఘవయ్య, కోడిరెక్కల సత్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,నవంబర్6,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన, ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం ఇంటింటి కుటుంబ సర్వే జరుగున్న పట్టణంలోని సోమ్లతండా, 26వ వార్డు ఆదర్శనగర్, జమాండ్లపల్లి అంబేద్కర్‌నగర్, మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి మూడురోజుల కుటుంబాలు, ఇంటి నెంబర్లు, గ్రామం, వార్డు, కుటుంబాల సంఖ్య, ఇంటింటికి



స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరిస్తారని అనంతరం ఈ నెల 9నుండి పూర్తి సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఈ సర్వేలో 1884మంది ఎన్యుమరేటర్లను నియమించి వారిపై 186మందిని సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు. 2,45,953 కుటుంబాల్లో సర్వే నిర్వహించను న్నట్లు తెలిపారు. విదుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సర్వే యొక్క రోజువారి నివేదికలను సమర్పించాలని సూపర్‌వైజర్లను, నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్వతగిరి కార్యదర్శి పార్వతి, 26వ వార్డు ఆదర్శనగర్, ఆర్.పి సరితలను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపిడివో రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## శాస్త్రీయ విద్యను సాదిద్దాం

మహబూబాబాద్ రూరల్,నవంబర్6,ప్రభాతవార్త:



శాస్త్రీయ విద్య సమసమాజ స్థాపనకై ఉద్యమిద్దామని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపటి పృద్వీలు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా కార్యదర్శి గౌతమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణసభలో వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు తొలిగిపోవడానికి, సమసమాజ స్థాపనకై విద్యార్థి అమరవీరులు జార్జిరెడ్డి, చంద్రశేఖర్‌ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్‌లు అసువులుబాసారని కొనియాడారు. విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా విద్యాసంస్థల్లో, వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం.ఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, పైండ్ల యాకయ్య, గణేష్, సుహిత, జస్వంత్, జగదీష్, పండు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండా

మహబూబాబాద్ రూరల్,నవంబర్6,ప్రభాతవార్త:



ప్రజా సమస్యలపై పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ అన్నారు. అమరవీరుల వర్ధంతి సభల్లో భాగంగా మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఎస్.కె బాబన్న అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభల్లో వారు పాల్గొని మాట్లాడుతూ గత 50ఏళ్లుగా విప్లవకారుల ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల పోడుభూములను కొట్టించి ఆదివాసులకు, గిరిజన ప్రజలకు పంచిపెట్టడం జరిగిందన్నారు. ఈ భూపోరాటంలో ప్రభుత్వ నిర్భందకాంఢలో అనేకమంది అమరలైయ్యారన్నారు. అమరుల త్యాగాలను స్మరించడం అంటే వారు చూపిన బాటలో ప్రయాణించి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే అన్నారు. ఈ వర్ధంతి సభలో ప్రతాప్‌రెడ్డి, ఎస్.కె మదార్, అప్పారావు, రాంసింగ్, సాంబ, షర్ఫుద్దీన్, రామచంద్రు, ఉపేందర్, దేవేందర్, గణేష్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలమ్మ, ఎర్రమ్మ, యశోద, లింగయ్య, వీరన్న, రామన్న, వెంకన్న, రంగన్న, కొమురయ్య, సత్యం, ఎల్లయ్య, సాయిలు, భద్రయ్య, యాకయ్య, రాజాలు, గణేష్, దిలీప్, సోమన్న, పాపన్న, శ్రీను, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి

**-ఎంపిడివో విజయలక్ష్మి**



బయ్యారం,నవంబర్6,ప్రభాతవార్త: సమగ్ర కులగణ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపిడివో విజయలక్ష్మి కోరారు. బుధవారం బయ్యారం మండలకేంద్రంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి న్యాయం చేయడం కోసమే సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పెర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలు, అసోహలను స్థానికులు నమ్మవద్దని సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి

మరిపెడ,నవంబర్6,ప్రభాతవార్త:



సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య పార్టీ శ్రేనులకు పిలుపునిచ్చారు. బుధవారం దుండి వీరన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మండలంలోని గుండెపూడి గ్రామంలో ఈ నెల 7న సిపిఎం 9వ మహాసభలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల,మతాలు, పార్టీకలు అతీతంగా ప్రజలు, మేధావులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశంలో నిరుపేద ప్రజలందరికి అండగా నిలిచేది సిపిఎం పార్టీ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ అందరు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రాజన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మరిపెడ,నవంబర్6,ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్ర తతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేసి 150మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పగటిపూట కుట్టే దోమల ద్వారా డెంగ్యూ జ్వరం వస్తుందన్నారు. ఇంటి పరిసరాల్లో ఉండే కుండిలు, కూలర్లు, కొబ్బరిబొండాలలో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు బిజి అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపడంలేదని ఫలితంగా తక్కువ సమయంలోనే బిపి, షుగర్ వంటి వ్యాదుల బారిన పడుతున్నారని అన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండోచ్చని హితవుపలికారు. ఉచిత వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు కీర్తి, అశ్విని, సంస్థ సహా కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డొనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్త నసీమ, గ్రూపు లీడర్లు మణెమ్మ, సుజాత, బుజ్జి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు వెండి కోరమీసాలు బహుకరణ

మరిపెడ,నవంబర్6,ప్రభాతవార్త:

మరిపెడ పట్టణం శివారులోని బ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి సహిత హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలోని శివలింగానికి బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు వాస్తవ్యులు రుద్రాక్షల లీలాకుమార్, శోభారాణి దంపతులు వెండి కోరమీసాలు, నామలు, కళ్లను బహుకరించారు. గతంలో ఈ ఆలయంలో తాము కోరిన కొర్కెలు నెరవేరడంతో స్వామివారి మొక్కులను చెల్లించుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బుక్కమటం నవీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొంపెల్లి సురేందర్‌రెడ్డి, కార్యదర్శి దుబ్బాక లక్ష్మారెడ్డి, కోశాధికారి వెంకన్న, రమేష్, వీరభద్రం, శివయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కుల అందజేత

కురవి,నవంబర్6,ప్రభాతవార్త:



మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను గ్రామపార్టీ అధ్యక్షులు దొంగల జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతో బాధితులకు సహాయం అందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మద్దినాల సుజాత రూ.60వేలు, చాగాని మంగమ్మ రూ.51వేలు, తాడోయిన ఐలమ్మ రూ.60వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, నాగన్న, మహ్మద్, రామచంద్రు, బిక్షపతి, రవీందర్, రవి, లింగన్న, రమణయ్య, ప్రసాద్, అనిల్, వీరన్న, మహేందర్, నాగేష్, సంజీవరెడ్డి, ఐలయ్య, రమేష్, వీరన్న, గోపాల్, లక్ష్మినారాయణ, శ్రీను, సురేందర్, రాములు, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం నేరాలపై అవగాహన

**-ఎస్సై తిరుపతి**

బయ్యారం,నవంబర్6,ప్రభాతవార్త: సైబర్ క్రైం నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. బుధవారం స్థానిక క్రీడామైదానంలో ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైం, వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. తమ సెల్‌ఫోన్‌లకు తాము అధికారులమంటూ ఎవరు ఫోన్‌చేసి అడిగినా ఎలాంటి ఓటిపిలు అడిగినా, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినా సైబర్‌క్రైం వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలీస్ సిబ్బంది ఖాజా, సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఖోఖో పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



ఓ సిటీ మైదానంలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నుండి ఖోఖో పోటీలో పాల్గొన్న అంగోతు సంధ్య(17 సంవత్సరాలు లోపు) బాలికల విభాగం నుండి మరియు శివరాం బాలుర విభాగం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ ఎంపిక కావడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు కందుల స్వామిని కూడా విద్యార్థులతో పాటు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు మాట్లాడుతూ చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం అని తెలియజేశారు. ఈ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఇచ్చే యోగ్యాత పత్రాలు విద్యార్థులకు భవిష్యత్‌లో కూడా ఉపయోగపడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.అరుణకుమారి, బి.రాజేష్, యస్ వాణి, షౌరి అసంతిన, బి.నరేష్ కుమార్, రవీందర్ రెడ్డి, బి.రాజమౌళి, సుజాత, నిర్మల, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని అమృతండా గ్రామంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం అందించారు. తండాకు చెందిన ముఖ్య భూక్య దివ్య, భూక్య నర్సింహా, బోడ సార్కు ఇటీవల అనారోగ్యంతో గురయ్యారు. ఈ మేరకు వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మంజూరి అయిన చెక్కులను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ నర్సింహా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని మాత శిశు సంరక్షణ జిల్లా అధికారి డా. పద్మశ్రీ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు. ప్రతి నెల గర్భినీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. పిల్లలు పౌష్టికాహారం లోపం లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ దావఖానలో కాన్పులు అయితే రవాణా సౌకర్యం పారితోషికం ఉచిత వైద్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, సూపర్‌వైజర్ సంధ్య హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కులగణన

కురవి,నవంబర్6,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన, ఇంటింటి సమగ్ర సర్వే బుధవారం కురవి మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపిడివో వీరబాబు కులగణనలో పాల్గొని ప్రజల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6నుండి 30వరకు ఈ కులగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు అధికారులకు సరైన వివరాలు అందించి సహకరించాలన్నారు. వారి వెంట తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంఈవో బాలాజి, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఎన్యూమనేటర్లు పాల్గొన్నారు.

## రైతుకు పంటనష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు వరదనీటితో నష్టపోయిన పంటలకు సంబంధిత రైతులకు పంటనష్టపరిహారం వెంటనే చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధి రాంపురం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ సమావేశంలో పార్టి రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పంటల పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలు మాఫి కాక మానసిక ఆందోళనలతో మాఫి కోసం ఎదురుచూస్తున్నారని, రైతులందరికి రుణాలు మాఫి చేస్తామంటు కొంతమందికే మాఫిచేసి దులుపుకున్నారని, రుణాలు తీసుకున్న రైతులందరికి రుణాలు వెంటనే మాఫి చేసి కొత్తరుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో లబ్ధిదారుల ఎంపిక చేయడంలో పారదర్శకతను పాటించి అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని లేనిచో పార్టి ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమానికి వెనుకాడబోమని హెచ్చరించారు. కాలయాపన చేయకుండా పంటనష్టపోయిన రైతులందరికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దార్ల నగేష్, వెంకటనర్సమ్మ, సింగురమేష్, బాసిపంగు వీరస్వామి, ఎల్లంకి సరిత, చిరంజీవి, నీలమ్మ, లలిత, తదితరులున్నారు.

## రైతులను మోసం చేస్తే కఠినచర్యలు తప్పవు

పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని ఈరవెన్ను, తొర్రూరు జె.చాకలి ఐలమ్మ పాలకురిత మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించి సన్నరకం దొడ్డురకం ధాన్యాలను వేర్వేరుగా ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని, మూమెంట్ రిజిష్టర్‌లో కేంద్రం నిర్వహణ తీరును నమోదు చేయాలని సహకార సంఘం నిర్వాహకులకు సూచించారు. తేమశాతం వచ్చిన సన్నరకం ధాన్యాన్ని ముందుగా తరలించాలన్నారు. ఓపీ ఎమ్మెస్‌పై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని, రైతులు తమ పొలాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న స్థలాన్ని వినియోగించుకోవాలనారు. తేమశాతం ప్రతీరోజు రైతులకు చూపిస్తూ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాసరావు, పాక్స్ చైర్మన్ మైసిరెడ్డి, ఏఈఓ దీపక్, రాధిక, రైతులు పాల్గొన్నారు.

– ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్..:

ఐకేపీ ధాన్యం మార్కెటింగ్‌సెంటర్‌ను అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ ఆవరణలో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు, సన్నరకం ధాన్యం రికార్డులను కొనుగోలు చేసే ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌రావు, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పర్యావరణ పరిరక్షణకు ఈ బైక్స్ ఎంతో దోహదం

బచ్చన్నపేట, నవంబరు 6 ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణకు వాతావరణ కాలుష్య నివారణకు ఎలక్ట్రానిక్ బైక్స్ ఎంతో దోహదపడుతాయని తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎస్ఐ ఎస్‌కె.హమీద్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని జనగామ రోడ్డువైపున ఎస్ఆర్‌పెట్రోల్ బంకు వద్ద కార్తికేయ ఎలక్ట్రానిక్ ఎస్కె మోటారు బైక్స్ షోరూం ను యజమాని మైపాల్‌రెడ్డి సమక్షంలో మండల పరిధి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పర్యావరణ పరిరక్షణకోసం వాతావరణ కాలుష్య నివారణ కోసం పొగలేని వాహనాలను ప్రజలకు తక్కువ ధరకు అందుబాటులో అందించేలా కృషి చేస్తుందన్నారు. తక్కువ ధరతోపాటుగా పెట్రోల్ లేకుండా ఉచిత విద్యుత్‌తో రీచార్జ్ చేసుకుని రాకపోకలకు ప్రణాళికానికి ఎంతో ఈ బైక్‌లు దోహదపడుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో యజమాని మైపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, ఎల్లయ్య, కార్యనిర్వాహకులు పంబాల మల్లేశం, మహేందర్, కోనేటి స్వామి, హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, వీరగౌడ్, తిరుమల్‌రెడ్డి, మురళి, భిక్షపతి, కరుణాకర్, పార్టీ నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## టిడిపికి పూర్వ వైభవం తెస్తాం

కొండపల్లి రామచంద్ర

కరకగూడెం, ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కమలాకర్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం అడ్ హక్ కమిటీ కన్వీనర్ కొండపల్లి రామచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై టిడిపి జెండాజెండా ను ఆవిష్కరణ,సభ్యత్వ నమోదు కార్యక్రము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సభ్యత్వం పొందిన వ్యక్తి ప్రమాదం జరిగి మరణిస్తే 5 లక్షలు నామినికి ఇవ్వడం జరుగుతుంది. అలాగే మరణం ఎలా అయినా తక్షణ సాయంగా 10 వేలు ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. ప్రతి ఒక్కరు 100 రూ తో సభ్యత్వం తుసుకోవాలని సూచించారు. పినపాకలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు.రాబోయే పంచాయతి ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతి పోటీలో ఉండాలి అని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడ్ హక్ కమిటి సభ్యులు. వట్టం నారాయణ. పోటు రాంగారావు. వాసిరెడ్డి చలపతిరావు. బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తల్లూరి జగదీశ్వరారావు. గుండాల మండల అధ్యక్షులు తోలేం సంబయ్య. పినపాక అధ్యక్షులు తోట వెంకటేశ్వరావు. ఆళ్లపల్లి మండల అధ్యక్షులు పరమేశ్వరవారి. మాజీ సర్పంచ్ బచ్చల భారతి. కంచేతి వెంకటేశ్వరరావు ,బేగం. పాయం లక్ష్మినారాయణ. వాసు. ఇల్లందుల నరసింహులు. వీసం సత్యనారాయణ. అవుదొడ్డి శ్రీను. కళ్యాణ్. రాజేష్ సాయి తదితరులు పాల్గొన్నారు



## ఎజెన్సీలో కుల గణన ప్రక్రియ మొదలు

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన కార్యక్రమంలో భాగంగా గూడూరు ఎజెన్సీ మండలంలో బుధవారం తొలి రోజు ప్రక్రియ ప్రారంభవమైంది. గ్రామాలలోని కుటుంబాల సంఖ్య, గృహాల సంఖ్య తదితర అంశాల గుర్తింపుకు సంబంధించి జాబితాల తయారీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లుగా నియామకమైన వారు ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ ప్రక్రియ చేపట్టారు. మండలంలో ప్రారంభమైన తొలిరోజు కార్యక్రమాన్ని ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు పరిశీలించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని 41 గ్రామపంచాయతీలలో సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను బుధవారం ప్రారంభించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 17706 గృహాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఇట్టి ఇళ్ల సర్వే కొరకు 124 మంది ఎన్యుమరేటర్లను, 12 మంది సూపర్‌వైజర్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. గ్రామాలలో ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని ఎంపిడిఓ విజ్ఞప్తి చేసారు

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## టిజిఓ అధ్యక్షుడిని సన్మానించిన ఉపాధ్యాయులు

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లాశాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గూడూరు ఎస్టీఓ ఎండి రఫీని మండలంలో డిఎస్సీ ద్వారా నూతనంగా విధుల్లో చేరిన పలువురు ఉపాధ్యాయులు బుధవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు ఎంప్లాయిస్ ఐడి నంబర్లు త్వరితగతిన ఇప్పించడంలో ఎస్టీఓ సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీఓ రఫీ మాట్లాడుతూ నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు శ్రద్ధగా విధులు నిర్వహించాలని, ట్రెజరీ శాఖ పక్షాన అందించాల్సిన సహాయ సహకారాలను తాము అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, అర్జున్‌రావు, రేణుక, కుమార్, నాగరాజు, మధు, రమేష్, సుమలత, యాదలక్ష్మి, హరి, వెంకన్న పాల్గొన్నారు.

# వరికోత మిషన్ల నిర్వాహకులకు అవగాహన

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



వానాకాలం సీజన్ వరికోతలు ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో వరికోత మిషన్‌ల నిర్వాహకులకు వ్యవసాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కలిగించారు. ఈమేరకు బుధవారం క్షేత్ర సందర్శన చేపట్టిన మహబూబాబాద్ ఎడిఎ అజ్మీర శ్రీనివాస్‌రావు, మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్‌లు వరికోత యంత్రాల నిర్వాహకులతో మాట్లాడారు. వరి చేను పూర్తి పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోత ప్రారంభించాలని, దీని వల్ల ధాన్యంలో తాలు లేకుండా ఉంటుందని సూచించారు. కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్‌లో ఉంచాలని, మిషన్ ఆర్‌పిఎం 18-20 వరకుపై ఉండేలా చూసుకోవాలని, గేర్ స్పోట్ ఎ2 నుండి బి1లో పెట్టి కోత కొనసాగించాలని తెలిపారు. ఈ సూచనలు పాటించడం ద్వారా వరి పంటలో తాలు, మట్టి, గడ్డి రాకుండా చూసుకోవచ్చని, దాదాపుగా నాణ్యమైన ధాన్యం చేతికొచ్చేలా చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ మధు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**గంగారం, నవంబర్ 6, ప్రభాతవార్త**



భారత విప్లవోద్యమంలో భూమి, భుక్తి, దేశ విముక్తి కొరకు తమ ప్రాణాలర్పించిన అమరుల ఆశయ సాధనకై పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బూర్క వెంకటయ్య అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మండలంలోని గంగారం, కోమట్లగూడెం గ్రామాలలో సంస్మరణసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారంలోని పెద్ద బూర్క వెంకటయ్య, ఇర్ప బాబురావు, పూనెం లక్ష్మీనారాయణ, పూనెం రామన్న, కోమట్లగూడెంలో గొగ్గెల్ల లక్ష్మన్న, ఈసం జనార్ధన్, జనగం నారాయణ, పడిదల శ్రీను, కుంజా ఎర్రన్నల స్థూపాలపై ఎర్ర జెండాలు ఎగురవేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో చంద్రపుల్లారెడ్డి నాయకత్వాన నిర్మించిన ప్రతిఘటన పోరాటంలో, మారుమూల ఎజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐఎంఎల్ ఎన్డీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములై ఎందరో వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కొరకు పని చేసి అమరులయ్యారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంలో పురోగమిస్తూ అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈక రవికుమార్, ఈసం కాంతారావు, పెద్ద స్వామి, సమ్మయ్య, నరేష్, కొమిరెల్లి, మల్లయ్య, వెంకన్న, సమ్మక్క, లక్ష్మి, జనార్ధన్, సమ్మక్క, మధుకర్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్యూస్ ప్యాకెట్ల పంపిణి

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



గూడూరులోని అరవింద విద్యాలయం విద్యార్థులకు, చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థినులకు మండలంలోని దామరవంచ గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భూక్య పద్మభద్రునాయక్ ఆధ్వర్యంలో పోషక విలువలు గల జ్యూస్, బిస్కట్ ప్యాకెట్లను పంపిణి చేసారు. ఈమేరకు బుధవారం ఆయా పాఠశాలలను సందర్శించిన పద్మ 427 మంది విద్యార్థులకు వీటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు న్యూట్రేషన్ విలువలతో కూడిన బలవర్ధకపు ఆహారం, పానీయాలు అవసరమని, తన వంతు సాయంగా విద్యార్థులకు వాటిని అందించాలనే ఉద్దేశ్యంతోనే జ్యూస్ ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు గురికావద్దు

**కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త**

స్మార్ట్‌ఫోన్లు ఉపయోగించే వారు సైబర్ మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు కోరారు. మండలంలోని కల్వల ఆదర్శపాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తున్న విద్యార్థుల తల్లి దండ్రులు ఎలా మోసపోయే అవకాశం ఉందో వివరించి చెప్పారు. విద్యార్థులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలు వాడవద్దని, డిపి ఫోటోలు పెట్టవద్దని సూచించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బంది పెట్టే అవకాశం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు అలవరచుకోవాలని, ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, హెయిర్ స్టైల్ మార్చుకోవాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్‌లో పట్టుపడితే వారి తల్లిదండ్రులు జైలుకు వెళ్లే ప్రమాదముందన్నారు. పాఠశాల ఆవరణల్లో షి టీం బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తారని, జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనంతరం ఎస్ఐని విద్యాలయం ప్రిన్సిపాల్ నవీన్‌తో పాటు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు.



## ద్విచక్రవాహనాలు ఢీకొని గాయాలు

**కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త**





మండలంలోని కల్వల గ్రామ సమీపంలోని గాంధీనగర్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కలవల గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ మహబూబాబాద్ నుండి తన ద్విచక్రవాహనంపై తన గ్రామానికి వస్తుండగా కోమటిపల్లి గ్రామానికి చెందిన రామావత్ స్వామి తన ద్విచక్రవాహనంపై మహబూబాబాద్ వెళుతున్నాడు. కాగా మార్గమధ్యంలోని గాంధీనగర్ వద్ద వీరి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సతీష్, స్వామిలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వీరిని స్థానికుల సహకారంతో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్సకై తరలించారు.

## విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం

**కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త**

కొన్ని సంవత్సరాల క్రితం విమాన ప్రమాదంలో మృతి చెందిన కేసమద్రం వాసులు వోలం జనార్థన్, నీలిమ, ఆకాష్‌ల 24వ వర్థంతి సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం వారి వర్థంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఈసారి పాఠశాల ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు భోజనం అందజేసారు. కార్యక్రమంలో మృతుడు జనార్థన్ తండ్రి వోలం బుచ్చిలింగం, కుమారుడు శ్రీనివాస్‌లతో పాటు వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్:**

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నందున వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతర నిర్వహణపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమయం చాలా తక్కువ ఉందని 14 తేదీన జాతర ప్రారంభం అవుతుందని రానున్న వారం రోజుల్లో అప్పగించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని అన్నారు. 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో బస్సులు నడపాలని, అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. అప్పగించిన పనులను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుండి 18వ తేదీ వరకు జరుగనున్న బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర, బ్రహ్మోత్సవాలపై పోలీస్, అటవీ, పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, వైద్య, రవాణా, అగ్నిమాపక శాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుంచి జరుగుతున్న పెద్ద జాతరని, పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకునే అన్ని రహదారుల్లో మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వచ్చే భక్తులకు సురక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 11వ తేది వరకు నిర్దేశించిన అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సమయం తక్కువ ఉన్నందున గురువారం నుండే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వరపల్లి నుండి భక్తులు జాతరకు ఎడ్ల బండ్లపై వస్తుంటారని, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మతులు చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. దేవాలయ పరిసరాలల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక పారి శుద్య సిబ్బందిని నియమించాలని నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓకు సూచించారు. విధులు నిర్భహించే సిబ్బందికి ఐడి కార్డులు జారీ చేయాలని తెలిపారు.నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయు పనులు తక్షణమే ప్రారంభించాలని అన్నారు. జాతరకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అవసరం ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర రోజుల్లో భక్తులు రవాణా చేసేందుకు వీలుగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు, వాహనాలు క్రమబద్ధీకరణకు రద్దీ నియంత్రణ చర్యలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాండవుల గుట్ట నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు శాశ్వత రహదారి నిర్మాణానికి అటవీశాఖకు నివేదికలు పంపాలని సూచించారు.అనంతరం జాతర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, డిఎస్పీ సంపత్ రావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, దేవాలయ ఈఓ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రుంటాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీ, గిర్నిగడ్డ, కుర్మవాడలో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వేకోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్‌లో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 6నుంచి 8వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లో తప్పులు నింపవద్దని, ఏమైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతీ ఇంటికి వెళ్లిసేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే ఎన్యుమరేటర్లకు పలు సూచనలు సందేహాలను నివృత్తి చేశారు.

## ఇష్టంతో చేసినప్పుడే ఎంత కష్టమైనా పని కూడా సులువు...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా ప్రభాత వార్త:**

ములుగు జిల్లాలో నిర్లక్ష్యపు పడగన కునుకు తీస్తున్న వైద్య ఆరోగ్యశాఖకి నూతనంగా ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గోపాలరావు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన పనితీరుకు చికిత్స ప్రారంభించారని ప్రజలు అంటున్నారు. ఆ దిశగా వారు కార్యాచరణ రూపొందించుకున్నట్టు తెలుస్తోంది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ గోపాలరావు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లకు ఆర్బిఎస్కె ప్రోగ్రాం డాక్టర్లకు,సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్, డాక్టర్ శ్రీకాంత్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ గోపాలరావు మాట్లాడుతూ, ట్రైబల్ జిల్లా అయినా ములుగులో మారుమూల గ్రామాల ప్రజలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరారు. విధి నిర్వహణను ఇష్టంతో చేసినప్పుడే ఎంత కష్టమైనా పని కూడా సులువుగానే చేయవచ్చునని ఈ సందర్భంగా డిఎంహెచ్ గోపాల్ రావు తెలిపారు. విధి నర్వహణలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సున్నితంగా హెచ్చరించారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా అసంక్రమిక వ్యాధుల కంట్రోల్ ప్రోగ్రాంలో మూడవ దశ (3)జరుగుతున్న ఈ కార్యక్రమంలో అబాకార్డు నమోదును 100 చేయాలని, మూడవ దశ అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ వచ్చే ఫిబ్రవరి నెలలోపు పూర్తి చేయాలని తెలిపారు. మాత శిశు సంక్షేమ ఆరోగ్యం, పోషకాహార కార్యక్రమంలో ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాల్లోపే నమోదు చేసి ఆమెకు అన్ని వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీకి నాలుగు(4) ఆంటీనేటల్ చెకప్ లు తప్పనిసరిగా చేయించాలని, గర్భం ధరించిన నాటినుండే ఆ గర్భిణీ స్త్రీకి మానసికంగా





ఉన్న భయాందోళన తొలగించి ప్రభుత్వ ఆసుపత్రి యందే ప్రసవం అయ్యేటట్లు గర్భిణీ స్త్రీలకు మోటివేషన్ చేయాలని తెలిపారు. రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అదనంగా ఐరన్ ఫోలిక్ మాత్రలు అందించి, ప్రత్యేకమైన సేవలు అందించి ,రక్తహీనతను తగ్గించాలని వివరించారు.తర్వాత ప్రతి వైద్యాధికారి,వారి వారి సిబ్బందికి ఓపన్ వాయిల్ పాలసీ గురించి తెలుపాలని చెప్పారు. క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలోని భాగంగా టీబి కేసులను గుర్తించి వారికి తెమడ పరీక్షలు ఎక్కువ శాతంలో చేసి టీబి కేసులను గుర్తించి, వారిని పోర్టల్ లో నమోదు చేయాలని చెప్పారు. వారికి వెంటనే చికిత్సను అందించినట్లయితే వ్యాధి ఇతరులకు సంక్రమించకుండా ఉండి వ్యాధి కూడా తగ్గుదల అవుతుందని తెలిపారు. అలాగే జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ,జ్వరముతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్.డి.టి. మలేరియా డెంగ్యూ టెస్టులు తప్పనిసరిగా చేయాలని సీజన్ తగ్గిన కూడా ఆంటీ లార్వా చర్యలపై, అడల్ట్ మస్కిటో నియంత్రణపై, ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యాధికారులకు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లకు తెలిపారు. ఆర్. బి. ఎస్. కే. ప్రోగ్రాంలో ఎనిమియ ముక్తి భారత్ ప్రోగ్రాం జరుగుతున్నదని ఈ కార్యక్రమంలో పాఠశాలలలోని ప్రతి విద్యార్థికి రక్త పరీక్షలు చేసి రక్తహీనత కలిగిన విద్యార్థుల లిస్టును తయారుచేసి వారికి ఐరన్ ఫోలిక్ మాత్రలు , అందజేసి రక్తహీనత నుండి విముక్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. అప్పుడే ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టడంతో పాటు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొదట ముందస్తుగా ప్రణాళికలు తయారు చేసుకొని దాని ప్రకారమే ఎనిమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్బిఎస్కె డాక్టర్లకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఏమో దుర్గారావు, అసంక్రమిక వ్యాధుల సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, ఆర్బిఎస్కె వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..

**హసన్‌పర్తి , నవంబర్ 6 , ప్రభాతవార్త:**

హసన్ పర్తి మండల పరిధిలోని వంగపహాడ్,నాగారం,హసన్ పర్తి, జయగిరి,అనసాగర్, గ్రామల్లో పిఎసిఎస్, గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు.అలాగే రైతులకు ఎవరు ఇబ్బంది కలిగించిన డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి కాల్ చేసి సమస్య చెప్తే తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల ధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,గడ్డం శివరాం ప్రసాద్ ,కొంక హరిబాబు,పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్,ఉదయ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ పల్లె దయాకర్,మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క,డిఆర్డిఓ సుధీర్ కుమార్,ఎపిఎం ప్రభాకర్, కె.లావణ్య,బి.మమత,అహల్య,లావణ్య తదితరుల పాల్గొన్నారు.

